APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | ఆదివారం | 31 మే 2026 | సంపుటి : 17 | సంచిక : 260 | పేజీలు : 12 | వెల : 5/-




గ్రీన్‌కార్డు దరఖాస్తు దారులకు ఊరట

2 లో..

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్



### కాళేశ్వరంను పడావు పెట్టడం సరికాదు

- ప్రాజెక్టు మరమ్మతులపై ఎందుకీ తాత్సారం
- ప్రభుత్వం తీరుపై బండారు దత్తాత్రేయ విమర్శలు

2 లో..



### ఆందోళనకరంగా నకిలీ నోట్ల చలామణి

- ఆర్‌బిఐ నివేదికలో పలు అంశాలు వెల్లడి
- నగదు రహిత చెల్లింపులు పెరగాలని సూచన

2 లో..



### బంగారానికి తగ్గుతున్న డిమాండ్

- మరోమారు స్వల్పంగా తగ్గిన పసిడి ధరలు

2 లో..

# పరీక్షలు కూడా సరిగా పెట్టలేరా?

- సిబిఎస్ఇ మూల్యంకలనంలో లోపాలు దారుణం
- అసమర్థ వ్యవస్థలపై దేశాన్ని నిర్మించలేమన్న కెటిఆర్
- విద్యార్థులకు అండగా పోరాడుతామని ప్రకటన



**హైదరాబాద్, నీలగిరివార్త :** దేశంలో నీట్ పరీక్షల అక్రమాలపై రేగిన వివాదం ఇంకా చల్లబడకముందే, భారతీయ విద్యా వ్యవస్థ ప్రతిష్టను మరింత మసకబారుస్తూ సీబీఎస్‌ఈ 12వ తరగతి ఫలితాల వివాదం తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇటీవలే విడుదలైన సీబీఎస్‌ఈ ఫలితాలలో డిజిటల్ మూల్యాంకనం లోపాల కారణంగా తీవ్ర గందరగోళం నెలకొంది. ఈ మార్కుల తారుమారు వ్యవహారం దేశవ్యాప్తంగా దాదాపు 18.5 లక్షల మంది విద్యార్థులను, వారి తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనలో ముంచెత్తింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. న్యాయం కోసం ఉధృతంగా పోరాడుతున్న విద్యార్థులకు తన పూర్తి మద్దతును ప్రకటిస్తూ.. దేశ భవిష్యత్తును ఇలాంటి కుళ్ళిన, అసమర్థ వ్యవస్థల మీద ఎంతమాత్రం నిర్మించలేమని హెచ్చరించారు. ఈ మొత్తం వ్యవహారంలో గతంలో తెలంగాణను కుదిపేసిన ఒక చేదు జ్ఞాపకం మళ్లీ తెరపైకి వచ్చిందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. 2019లో తెలంగాణలో ఇంటర్మీడియట్ ఫలితాలను అస్తవ్యస్తం చేసి, పలువురు విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైన 'గ్లోబరేనా' సంస్థ ఇప్పుడు కేవలం తన పేరును మార్చుకుని, సీబీఎస్‌ఈ నుంచి అంతకంటే పెద్ద కాంట్రాక్ట్‌ను దక్కించుకోవడం అత్యంత

మిగతా 2వ పేజీలో..



### కాంట్రాక్టర్ల ధర్నాకు బిఆర్ఎస్ మద్దతు

- వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలన్న కెటిఆర్

2 లో..



# బాల్క సుమన్ అరెస్ట్

- సింగరేణిపై బాల్క సుమన్ వ్యాఖ్యలు
- కేసు పెట్టి అరెస్ట్ చేసిన పోలీసులు
- ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూనే ఉంటానన్న బాల్క



**హైదరాబాద్, నీలగిరివార్త :** బీఆర్ఎస్ పార్టీ కీలక నేత బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. సింగరేణిపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. బాల్క సుమన్‌ను నాంపల్లి కోర్టుకు తరలించారు. పోలీసులు అరెస్ట్ చేయడానికి ముందు బాల్క సుమన్ మీడియాతో మాట్లాడుతూ.. 'నేను ఎక్కడికీ పారిపోలేదు.తెలంగాణ భవన్‌లోనే ఉన్నా. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే జైలుకు పంపుతున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నాపై 250కి పైగా కేసులు పెట్టారు. క్యాతనపల్లి ఎన్నిక సమయంలోనూ నన్ను జైల్లో పెట్టారు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నన్ను టార్గెట్ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రశ్నిస్తూనే ఉంటాం. సింగరేణిలో వారసత్వ

మిగతా 2వ పేజీలో..

## మోసపు హామీలతో గద్దెనెక్కి దగా

- కాంగ్రెస్ పాలనలో రైతులు మోసపోయారు
- బిజెపి ప్రజల్లోకి వెళితే తప్ప ప్రభుత్వం మేల్కోలేదు
- కేంద్రాన్ని విమర్శించడం తప్ప చేసిందేమీ లేదు
- మీడియా సమావేశంలో మండిపడ్డ కిషన్ రెడ్డి



**హైదరాబాద్, నీలగిరివార్త :** మార్పు పేరుతో దొంగ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. తెలంగాణ రైతాంగం పట్ల నిర్లక్ష్యంగా నిస్సిగ్గుగా వ్యవహరిస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ లేని విధంగా దళారులు, ప్రభుత్వం, రైస్ మిల్లర్ల చేతిలో రైతులు విలవిల్లాడుతున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం చేతకానితనం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. మంత్రులు ఏసీ రూముల్లో గడిపారని..

మిగతా 2వ పేజీలో..

### రైతులకు వెదర్ రిపోర్టు!

- తెలంగాణ వాతావరణ సలహా కార్యక్రమం
- ప్రారంభించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



2 లో..



### కర్నాటక సిఎల్‌పి నేతగా డికె ఏకగ్రీవ ఎన్నిక

- 3న ప్రమాణ స్వీకారానికి పార్టీ నిర్ణయం
- డికెను సిఎల్‌పి నేతగా ప్రతిపాదించిన సిద్దరామయ్య
- నాయకత్వ మార్పు సజావుగా జరిగిందన్న కెసి వేణుగోపాల్

2 లో..

### మధ్యప్రదేశ్‌లో ఘోర ప్రమాదం

- ట్రాక్టర్ బోల్తా పడి ఆరుగురు మృతి
- మరో 40మందికి తీవ్ర గాయాలు

2 లో..

# అలిగిన సీఎం రేవంత్!

- మోటర్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో పోటీచేయను
- ఉచిత విద్యుత్ ఆపేసినా రాజకీయాల నుంచి తప్పకుంటా
- లేకుంటే బిఆర్ఎస్ రాజకీయాల నుంచి తప్పకుంటుందా
- రైతుల ముసుగులో లబ్ధికి కెసిఆర్ రాజకీయ ఎత్తుగడలు
- ధాన్యం కొరుగోళ్లలో కేంద్రం తీరు దుర్మార్గం
- కొనకపోతే బిజెపి ఎంపిల ఇళ్లముందు ధాన్యం పోస్తాం
- హరీశ్‌రావు భవిష్యత్తు ఆయన చేతుల్లోనే లేదు
- మహేశ్ గౌడ్‌ది నాది విన్నింగ్ కాంబినేషన్
- మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ నిలిపివేసినా, మోటార్లకు మీటర్లు పెట్టినా తాము ఎన్నికల్లో పోటీ చేయబోమని, ఈ సవాల్‌కు బీఆర్ఎస్ సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేస్తూ.. రాజకీయ లబ్ధి కోసమే కేసీఆర్ రైతుల ముసుగులో లైఫ్ లైన్ కోసం ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దేశంలోనే తొలిసారిగా రైతుల కోసం ప్రత్యేకంగా 'రైతు డిస్కం' ఏర్పాటు చేశామని, దీనివల్ల ప్రభుత్వానికి తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేసే వెసులుబాటుతో పాటు జవాబుదారీతనం పెరుగుతుందని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మోటార్లకు మీటర్లు పెడితే,

మిగతా 2వ పేజీలో..




## తెలంగాణ ఉద్యమకారులకు తగిన గుర్తింపు

- జూన్ 4న అఖిలపక్ష భేటీ జరపాలని నిర్ణయం
- కేశవరావు కమిటీ తొలి భేటీ

**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం నియమించిన కమిటీ శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఛైర్మన్ డా. కె. కేశవరావు అధ్యక్షతన సమావేశం అయ్యింది.కమిటీ సభ్యులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్, మోతే శోభన్ రెడ్డి లు సంబంధిత ఉన్నతాధికారులతో జరిపిన ఈ సమావేశంలో విధి విధానాలు, ఉద్య మకారుల సమాచార సేకరణ తదితర అంశాలపై చర్చించారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం ఈ నెల 15వ తేదీన జివో .679 జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కమిటీ సచివాలయంలో మొదటి సారి నేడు సమావేశమైంది. జూన్ 4వ తేదీన అన్ని పార్టీల ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు, సలహాలు స్వీకరించాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్ర సాధన

మిగతా 2వ పేజీలో..



### విజయవాడ హైవేపై బస్సు దగ్ధం

- తృటిలో తప్పిన పెద్ద ప్రమాదం
- బస్సులో ఉన్న ప్రయాణికులు సురక్షితం

2 లో..



### ఎసిబికి చిక్కిన సైబర్ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్

- 4 లక్షల లంచం తీసుకుంటుండగా పట్టివేత

2 లో..

# పట్టణాలకు ఇందిరమ్మ ఇండ్లు!

- తొలి విడతగా లక్ష, మలి విడత మరో లక్ష ఇళ్ల నిర్మాణం
- ఏడాదిలోగా లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక
- పేదవాని గుమ్మం వద్దకు ప్రజా ప్రభుత్వ పథకాలు
- ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శంకుస్థాపన
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార మంత్రి పొంగులేటి




**హైదరాబాద్, నీలగిరివార్త :** పట్టణ పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసించే ప్రాంతాల పరిధిలోనే అధునాతనమైన ఇందిరమ్మ ఇళ్లను కట్టి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. త్వరలో క్యూర్ పరిధిలో తొలివిడతగా మంజూరు చేసిన లక్ష ఇళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడమేగాక ఏడాది తిరిగిలోగా వాటి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. శనివారం బంజారా హిల్స్‌లో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సముదాయానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి

మిగతా 2వ పేజీలో..

## గ్రీన్‌కార్డు దరఖాస్తు దారులకు ఊరట

**నిబంధనలపై అమెరికా యూటర్న్**



**వాషింగ్టన్, నీలగిరివార్త :** శాశ్వత నివాస హక్కు కోసం దరఖాస్తు చేసుకునే వారు తప్పనిసరిగా తమ స్వదేశాలకు తిరిగి వెళ్లాలని ఇటీవల ప్రకటించిన అమెరికా ప్రభుత్వం తాజాగా వెనక్కి తగ్గింది. ఆ నిబంధన అందరికీ వర్తించదని, దరఖాస్తును బట్టి ఇమిగ్రేషన్ అధికారులు నిర్ణయం తీసుకుంటారని అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం తాజాగా ప్రకటించింది. తాత్కాలిక వీసాలపై ఉన్నవారు గ్రీన్ కార్డ్ పొందాలంటే తమ స్వదేశంలోనే దరఖాస్తు చేసుకోవాలని గత వారం అమెరికా పౌరసత్వ, వలస సేవల సంస్థ మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ ప్రకటనతో హెచ్1బీ వీసాదారులు, విదేశీ విద్యార్థులు, తాత్కాలిక ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. దీనిపై తాజాగా డీహెచ్‌ఎస్ వివరణ ఇచ్చింది. ఈ నిబంధన ఎప్ప ట్నుంచో ఉందని, ఇమిగ్రేషన్ అధికారులకు తమ విచక్షణాధికా రాన్ని గుర్తు చేయడానికే గత వారం తాము మార్గదర్శకాలు విడు దల చేశామని తెలిపింది. రఖాస్తుదారుడి పరిస్థితులు, ఆర్థిక ప్రయో జనాలు, జాతీయ ప్రయోజనాల వంటి అంశాలను పరిశీలించి అతడు అమెరికాలో ఉండాలా, స్వదేశానికి వెళ్లాలా అనే విష యంపై ఇమిగ్రేషన్ అధికారులు నిర్ణయం తీసుకుంటారని తెలిపింది.

# కర్నాటక సిఎల్‌పి నేతగా డికె ఏకగ్రీవ ఎన్నిక

- 3న ప్రమాణ స్వీకారానికి పార్టీ నిర్ణయం
- డికెను సిఎల్‌పి నేతగా ప్రతిపాదించిన సిద్దరామయ్య
- మార్పు సజావుగా జరిగిందన్న కెసి వేణుగోపాల్

**బెంగళూరు, నీలగిరివార్త డెస్క్:**

కర్ణాటక కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ నేతగా ఎన్నికైన డీకే శివకుమార్ జూన్ 3న ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ మేరకు ఆయన ప్రమాణ తేదీ అధికారికంగా ఖరారైంది. జూన్ 3న కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేస్తారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం సాయంత్రం ప్రకటించారు. సీఎల్‌పీ నేతగా డీకే శివకుమార్ ఎన్నికైన అనంతరం మీడియాతో ఆ వివరాలను కేసీ వేణుగోపాల్ పంచుకున్నారు. సీఎల్‌పీ నేతగా డీకే ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు చెప్పారు. డీకే పేరును కాంగ్రెస్ అధిష్ఠానం సూచించగా, తొలుత సిద్ధరామయ్య, ఆ తర్వాత పరమేశ్వర ఆయన పేరును సీఎల్‌పీ సమావేశంలో ప్రతిపాదించారని, ఏకగ్రీవంగా దీనికి ఎమ్మెల్యేలు ఆమోదం తెలిపారని వివరించారు.



ముఖ్యమంత్రి మార్పు కాంగ్రెస్ పార్టీకి సమస్య అవుతుందని అంతా భావించారనీ, అయితే తమదంతా ఒక కుటుంబమని, అంతా ఏకగ్రీవంగా ఈ ఎన్నికను ఆమోదించడం పార్టీకి గర్వకారణమని అన్నారు. 2028లోనూ నాయకులందరికీ సపోర్ట్‌తో కర్ణాటకలో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాలతో సిద్ధరామయ్య ఈనెల 28న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి డీకే శివకుమార్ సీఎం పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమం చేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేంతవరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని సిద్ధరామయ్యకు గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ సూచించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్ల పాలన పూర్తి చేసుకుంది. ఇదిలావుంటే అంతకుముందు కర్ణాటకలో నాయకత్వ మార్పు ప్రక్రియలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ పార్టీ శాసనసభా పక్ష నేతగా డీకే శివకుమార్ ఎన్నికయ్యారు. శనివారం సాయంత్రం విధాన సౌధలో జరిగిన సీఎల్పీ సమావేశంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు డీకేను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. శివకుమార్ పేరును మాజీ సీఎం సిద్ధరామయ్య ప్రతిపాదించగా సీనియర్ నేత పరమేశ్వర బలపరిచినట్లు తెలిసింది. మరోవైపు జూన్ 3న నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కర్ణాటక కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. ఇందుకోసం బెంగళూరులోని లోక్‌భవన్ గ్లాస్ హౌస్‌లో ఏర్పాట్లు కూడా చేస్తున్నట్లు తెలిపింది.

## ఆందోళనకరంగా నకిలీ నోట్ల చలామణి

**ఆర్‌బిఐ నివేదికలో పలు అంశాలు వెల్లడి**

**ముంబయి, నీలగిరివార్త డెస్క్ :** దేశంలో నకిలీ నోట్ల అంతకంతకూ పెరిగిపోతున్నాయి. దర్యాప్తు అధికారుల సోదాల్లో పెద్ద మొత్తంలో నకిలీ కరెన్సీ పట్టుబడుతుండటమే ఇందుకు నిదర్శనం. బ్యాంకింగ్ వ్యవస్థలో నకిలీ కరెన్సీ నోట్ల గుర్తింపు 2025-26లో 5.7 శాతం పెరిగిందని భారత రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది. దీనికి ఆన్‌లైన్ లేదా కరెన్సీ రహిత ప్రవాహం పెరగాలని సూచిస్తున్నారు. నోట్ల రద్దు చేసినా నకిలీ నోట్ల ముద్రణ ఆగడం లేదని తెలుస్తోంది ప్రధానంగా ముఖ విలువ రూ.200, రూ.500 ఉన్న నోట్లే ఇందులో ఎక్కువగా వుంటున్నాయని తెలిపింది. 2025-26లో మొత్తంగా నకిలీ నోట్ల సంఖ్య 2,29,746కి పెరిగిందని, అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య 2,17,396గా వుందని ఆర్‌బిఐ తన వార్షిక నివేదికలో పేర్కొంది. 2024-25లో నకిలీ రూ.500 నోట్లు 20.5 శాతం పెరిగాయి. అంతకుముందు 1,17,722 గుర్తించగా, తర్వాత ఆ సంఖ్య 1,41,907కి చేరింది. అలాగే రూ.20 ముఖ విలువ ఉండే నోట్ల నకిలీ చలామణి కూడా బాగా పెరిగిందని ఆ నివేదిక తెలిపింది.

## రైతులకు వెదర్ రిపోర్టు!

**ప్రారంభించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**

**హైదరాబాద్, నీలగిరివార్త :** రాష్ట్రంలోని రైతులకు సమయానుకూల వాతావరణ సమాచారం, శాస్త్రీయ వ్యవసాయ సూచనలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తెలంగాణ వాతావరణ సలహా కార్యక్రమంను రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం అధికారికంగా ప్రారంభించారు. తెలంగాణ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, డెవలప్మెంట్ ఇన్నోవేషన్ ల్యాబ్ ఇండియా (డీఐఎల్ ఇండియా), ఎవిడెన్స్ యాక్షన్ సంస్థల సహకారంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ, డెవలప్మెంట్ ఇన్నోవేషన్ ల్యాబ్ ఇండియా మరియు ఎవిడెన్స్ యాక్షన్ సంస్థల మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది.

## విజయవాడ హైవేపై బస్సు దగ్ధం

**తృటిలో తప్పిన పెద్ద ప్రమాదం.. బస్సులో ఉన్న ప్రయాణికులు సురక్షితం**

**నల్లగొండ, నీలగిరివార్త :** హైదరాబాద్-విజయవాడ హైవేపై మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్ద కాపర్తి సమీపంలో శనివారం తెల్లవారుజామున ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అగ్నికి ఆహుతైంది. హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్తున్న రెయిన్‌బో ట్రావెల్స్‌కు చెందిన బస్సులో మంటలు చెలరేగగా.. ప్రమాద సమయంలో 36 మంది ప్రయాణికులు బస్సులో ఉండగా.. అందరూ సురక్షితంగా బయటపడటంతో పెద్ద ప్రమాదం తప్పింది. ప్రయాణ మధ్యలో బస్సు ఇంజన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పరిస్థితిని వెంటనే గుర్తించిన డ్రైవర్ అప్రమత్తమై బస్సును రోడ్డుపక్కన నిలిపివేసి ప్రయాణికులను వెంటనే దిగిపోవాలని హెచ్చరించాడు. దీంతో ప్రయాణికులంతా సురక్షితంగా బయటకు వచ్చారు. అయితే కొద్దిసేపటికే మంటలు బస్సు అంతటా వ్యాపించి పూర్తిగా దగ్ధమైంది.

## ఎసిబికి చిక్కిన సైబర్ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్

**4 లక్షల లంచం తీసుకుంటుండగా పట్టివేత**

**హైదరాబాద్, నీలగిరివార్త :** సైబర్ నేరగాళ్ల ఆట కట్టించాల్సిన పోలీసే అడ్డంగా లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో చిక్కాడు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న బత్తుల మహేందర్ లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ పట్టుబడ్డాడు. ఒక సైబర్ మోసం కేసులో బాధితుడి కుటుంబ సభ్యులను ఇరికించకుండా ఉండాలంటే... ఏకంగా 9 లక్షల రూపాయలు లంచం ఇవ్వాలని ఇన్‌స్పెక్టర్ మహేందర్ డిమాండ్ చేశాడు. ఇందులో భాగంగా బాధితుడి నుంచి ఇప్పటికే ఐదు లక్షల రూపాయల నగదును గుట్టుచప్పుడు కాకుండా వసూలు చేశాడు. మిగిలిన 4 లక్షల రూపాయల కోసం బాధితుడిని మరోసారి బెదిరింపులకు గురిచేశాడు. దీనితో విసిగిపోయిన బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. పక్కా ప్లాన్ ప్రకారం...శనివారం ఇన్‌స్పెక్టర్ మహేందర్ మిగిలిన 4 లక్షల రూపాయల లంచం డబ్బును తీసుకుంటుండగా, ఏసీబీ అధికారులు మెరుపు దాడి చేసి అతడిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇన్‌స్పెక్టర్ అరెస్ట్ అనంతరం అతడి అధికారిక నివాసంలో ఏసీబీ అధికారులు విస్తృతంగా సోదాలు నిర్వహించారు.

## బంగారానికి తగ్గుతున్న డిమాండ్

**మరోమారు స్వల్పంగా తగ్గిన ధరలు**

**ముంబయి, నీలగిరివార్త డెస్క్ :** దేశంలో బంగారానికి డిమాండ్ భారీగా పడిపోయింది. పసిడి విక్రయాలు 70 శాతం తగ్గిపోయాయి. ఈ నేపథ్యంలో ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. శుక్రవారం హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం 1,57,640 రూపాయల వద్ద ట్రేడ్ అయింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,44,500 రూపాయల వద్ద ట్రేడ్ అయింది. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,18,230 రూపాయల వద్ద ట్రేడ్ అయింది. శనివారం బంగారం ధరలు భారీగా తగ్గాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై రూ. 600.. 22 క్యారెట్ల బంగారంపై రూ. 550 .. 18 క్యారెట్ల బంగారంపై రూ. 450 తగ్గింది.

## కాంట్రాక్టర్ల ధర్నాకు బిఆర్ఎస్ మద్దతు

**వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలన్న కెటిఆర్**



**హైదరాబాద్, నీలగిరివార్త :**

హైదరాబాద్ నగరంలో జరిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నిర్వహించిన ధర్నాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ.. కాంట్రాక్టర్ల సమస్యలు, హామీల అమలు తీరుపై ప్రశ్నలు లేవనెత్తారు. ప్రజలకు న్యాయం చేయడంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..'కేసీఆర్ హయాంలో అధికారులకు స్వేచ్ఛనిచ్చి పని చేయమని చెప్పారు. ఒక్కో విద్యార్థి మీద ప్రత్యేక దృష్టి పెట్టి తొమ్మిదిన్నర ఏళ్ళు చదివించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు ఇచ్చారు. రేవంత్.. పేమెంట్ కోటాలో సీఎం పదవి తెచ్చుకున్నాడు. మూడు నెలల్లో పిల్లలు పుడతారా అని సీఎం అంటున్నాడు. మూడు నెలల్లో పిల్లలు పుట్టరని తెలుసు.. 30నెలల్లో కూడా పిల్లలు పుట్టకుంటే ఏమంటారు? కాంట్రాక్టులన్నీ సీఎం బామ్మర్దికి, మంత్రి పొంగులేటి కొడుకుకు వస్తున్నాయి. ముఖం బాగాలేక అద్దం పగుల కొట్టినట్లు ఉంది పరిస్థితి . కేసీఆర్ అప్పుల పాలు చేశారు అంటున్నాడు. కేసీఆర్ అప్పు చేసి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశారు. ఢిల్లీకి పోదాం.. జీవో నెంబర్ 17 రద్దు అయ్యేవరకు పోరాడుదాం. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. సెక్యూరిటీ లేకుండా రోడ్డు మీదకు రండి.. మీకు పరిస్థితి తెలుస్తుంది. మళ్ళీ 2028లో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది' అని కేటీఆర్ అన్నారు.

## పరీక్షలు కూడా సరిగా పెట్టలేరా?

మొదటిపేజీ తరువాయి..

దురదృష్టకరమని మండిపడ్డారు. కేంద్ర బోర్డు నిర్లక్ష్యం వల్లే ఇప్పుడు దేశవ్యాప్తంగా ఇంత పెద్ద గందరగోళం నెలకొందని విమర్శించారు. నాడు గ్లోబరేనా వ్యవహారంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యంతబాధ్యతాయుతంగా వ్యవహరిం చిందని కేటీఆర్ గుర్తుచేశారు. లోపాలను వెలికితీసేందుకు తక్షణమే ముగ్గురు నిపుణులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశామని, ఆ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా తప్పు చేసిన సంబంధిత అధికారులను పదవుల నుంచి తక్షణమే తొలగించామని కేటీఆర్ వివరించారు. అంతేకాకుండా, బాధ్యురాలైన సదరు సంస్థపై కోర్టులో చట్టపరమైన క్రిమినల్ చర్యలు కూడా తీసుకున్నామని ప్రస్తావించారు. ఇంతటి చెడ్డ పేరు ఉన్న ఒక అసమర్థ సంస్థను సీబీఎస్‌ఈ బోర్డు ఎలా నమ్మిందని కేటీఆర్ ప్రశ్నించారు. కేవలం ఆ సంస్థకు లబ్ది చేకూర్చేందుకే బోర్డు తన నిబంధనలను పదే పదే మార్చిందని ఆయన ఆరోపించారు. ఒక చిన్న పేరు మార్పు ప్రక్రియతో పాత తప్పులను దాచిపెట్టి, లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో, భవిష్యత్తుతో ఆడుకోవడం క్షమించరాని నేరమని స్పష్టం చేశారు. నిరుద్యోగం, పరీక్షల లీకేజీలు, తప్పుడు మూల్యాంకనాలతో దేశంలోని విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టేస్తున్నారని, లక్షలాది మంది మానసిక క్షోభకు కారణమైన ఈ మార్కుల వివాదానికి కేంద్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర విద్యాశాఖ మంత్రి కచ్చితంగా దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. బాధితులైన విద్యార్థులకు పూర్తి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉండి పోరాడుతుందని కేటీఆర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## కాళేశ్వరంను పడావు పెట్టడం సరికాదు

**బండారు దత్తాత్రేయ విమర్శలు**

**పెద్దపల్లి, నీలగిరివార్త :** లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుతం రైతులకు, ప్రజలకు పనికి రాకుండా పోయిందని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ విమర్శించారు. ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి కనిపించడం లేదని ఆరోపించారు. బండారు దత్తాత్రేయ గోదావరిఖనిలో పర్యటించి కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజ్‌పై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఇప్పటికే స్పష్టమైన నివేదిక ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని రైతులు సాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని దత్తాత్రేయ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మూడు ప్రధాన బ్యారేజీల్లో ప్రస్తుతం నీరు లేకపోవడం ఆందోళనకర విషయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి, రైతులకు సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## మధ్యప్రదేశ్‌లో ఘోర ప్రమాదం

**ట్రాక్టర్ బోల్తా పడి ఆరుగురు మృతి**

**భోపాల్, నీలగిరివార్త డెస్క్ :** మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. 50 మంది ప్రయాణికులతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడటంతో ఆరుగురు మరణించారు. 40 మందికిపైగా గాయపడ్డారు. ఈ ఘటన మధ్యప్రదేశ్, అనుప్పూర్ జిల్లా, గింర్జి గ్రామ పరిధిలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పడానియా గ్రామానికి చెందిన 50 మందికి పైగా స్థానికులు ఒక మతపరమైన కార్యక్రమం కోసం బిజోరా గ్రామానికి ట్రాక్టర్‌లో బయల్దేరారు. వీరంతా వెనుక ట్రాక్టర్‌లో ఉన్నారు. ఈ క్రమంలో గింర్జి గ్రామం వద్దకు రాగానే ట్రాక్టర్ ట్రాలీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ట్రాక్టర్‌లోని వారంతా ట్రాలీ కింద చిక్కుకుపోయారు. ఒకరిమీద ఒకరు పడిపోయి, తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రమాద తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. ఈ ఘటనలో ఆరుగురు మరణించగా, 40 మందికిపైగా గాయపడ్డారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. స్థానికులు కూడా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి చికిత్స కోసం తరలించారు. వీరిలో 15 మంది పరిస్థితి విషమంగా ఉండటంతో జిల్లా కేంద్రంలోని ఆస్పత్రికి తరలించారు. బాధితులకు చికిత్స కొనసాగుతోంది. ఈ ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. మరోవైపు ఈ ప్రమాదంపై మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల సాయం ప్రకటించారు. క్షతగాత్రులకు తగిన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

## బాల్క సుమన్ అరెస్ట్

మొదటిపేజీ తరువాయి..



ఉద్యోగాలు ఇస్తామన్నారు. దానినే ప్రశ్నించా. మరోసారి నన్ను జైలుకు పంపాలని రేవంత్, వివేక్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నన్ను జైలుకు పంపి పైశాచిక ఆనందం పొందాలని చూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రశ్నిస్తూనే ఉంటాం' అని అన్నారు. బాల్క సుమన్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదైంది. ఆనంద్ అనే వ్యక్తి బాల్క సుమన్‌పై నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బొగ్గు గని కార్మికుల సమావేశంలో బాల్క సుమన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదులో పేర్కొన్నాడు. 'సింగరేణిని తగలపెట్టండి. మిలిటెంట్ యాక్టివిటీ చేయాలి. ఆఫీస్‌లను తగలబెడదాం. నెల రోజులు జైలుకు పోయి వస్తాము' అని బాల్క సుమన్ కామెంట్లు చేసినట్లు ఆనంద్ తెలిపాడు.

## మోసపు హామీలతో గద్దెనెక్కి దగా

మొదటిపేజీ తరువాయి..

తమ ఎంపీలు, ఎమ్మెల్యేలు రైతుల దగ్గరికి వెళ్ళే వరకు మేలుకోలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానం గతంలో ఎలా ఉండేదో ఇప్పుడు అలానే ఉందని విమర్శించారు. రైతుల దగ్గర నుంచి కేంద్రం నేరుగా కొనదు.. మీ దద్దమ్మ తనం కేంద్రం మీద మోపుతున్నారని మండిపడ్డారు. దొడ్డు బియ్యం పండించే రైతుల పరిస్థితి ఏందని ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రైతులతో ఆడుకుంటున్నాయని.. ఈ ప్రభుత్వానికి కాంట్రాక్టులు, కమీషన్లు, భూ దందాల మీద ఉన్న దృష్టి రైతుల మీద లేదని విమర్శించారు. ఆ మంత్రి ఎంత ఈ మంత్రి ఎంత కమీషన్ తీసుకున్నారు.. నేనెంత తీసుకోవాలని చర్చిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. దేశ వ్యాప్తంగా విపరీతంగా ధాన్యం ఉత్పత్తి జరిగిందని.. ఎక్కడ గోదాంలు ఖాళీగా లేవని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.

## అలిగిన సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి..

రైతులకు ఉచిత విద్యుత్ నిలిపివేస్తే.. తాము ఎన్నికల్లో పోటీ చేయబోమన్నారు. తాము ఉచిత విద్యుత్ కొనసాగిస్తే.. బీఆర్ఎస్ ఎన్నికలకు దూరంగా ఉంటుందా అని సిఎం రేవంత్ సవాల్ విసిరారు. రైతుల ముసుగులో కేసీఆర్ రాజకీయ లబ్ధికి యత్నిస్తున్నారని ఆరోపించారు. అన్నదాతలకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించేందుకే రైతు డిస్కం ఏర్పాటు చేస్తున్నాం. ఉచితంగా అందిస్తున్న విద్యుత్ వినియోగాన్ని దీనికి కనెక్ట్ చేస్తున్నాం. రైతు డిస్కంతో జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలని ప్రధాని మోడీ ఎప్పుడూ చెప్పలేదన్నారు. ఇది చెప్పకున్నా బిఆర్ఎస్ తన రాజకీయ లబ్ది కోసం పదేపదే దీనిని వాడుకుందని ఆరోపించారు. ఎపిలో కూడా జగన్ స్మార్ట్ మీటర్లు పెడతానని ఎప్పుడూ చెప్పలేదన్నారు. ఇకపోతే మేం ఏడాదికి రూ.70 వేల కోట్లు అప్పు చేస్తే.. రూ.95 వేల కోట్ల అప్పు తీరుస్తున్నాం. మేం తీరుస్తున్న అప్పుల గురించి హరీశ్‌రావు చెప్పడం లేదు. రూ.54 వేల కోట్లు అప్పులు తీసుకుంటామని ముందే చెప్పాం. ఎఫ్‌ఆర్‌బీఎం పరిధి దాటి అప్పులు చేయడానికి అనుమతి లేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి వదిలేసిందే తప్ప ఒక్క గింజ కూడా కొనడం లేదని మండిపడ్డారు.

## పట్టణాలకు ఇందిరమ్మ ఇండ్లు!

మొదటిపేజీ తరువాయి..

పొంగులేటి మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వలే ప్రజలు ఒకచోట ఇళ్లు 30-40 కిలోమీటర్ల అవతల ఉండేలా చేయబోమని , ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్ గా తీసుకొని ఏ నియోజకవర్గ ప్రజలకు ఆ నియోజకవర్గంలోనే ఇళ్లు నిర్మిస్తామని ఇది పేదలకు పెద్దన్న , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానుకగా అందిస్తామని అన్నారు. రాష్ట్రంలో పేదవాని గుమ్మం వద్దకే ప్రజా ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామన్నారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , సర్వే తదితర శాఖలు ఒకే చోట అందుబాటులోకి తెచ్చేలా ఈ సమీకృత భవనాల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. తమ ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలలో భాగంగా మూడు కార్పొరేషన్ల పరిధిలోని 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటు రంగానికి ధీటుగా కార్పొరేట్ తరహాలో అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు. అంతేగాక ప్రభుత్వానిపై ఈ నిధుల భారం పడకుండా రియల్ ఎస్టేట్ నిర్మాణరంగంలో ప్రసిద్ధమైన సంస్థలకు నిర్మించే బాధ్యత అప్పగిస్తున్నామన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు తగిన గుర్తింపు

మొదటిపేజీ తరువాయి..

కోసం అనాడు ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న వారందరిని గుర్తించి ప్రభుత్వం సముచితంగా గౌరవించాలని ప్రభుత్వ లక్ష్యమని కమిటీ చైర్మన్ డా. కె. కేశవరావు తెలిపారు. అమరవీరుల కుటుంబాలు, తెలంగాణ ఉద్యమం తొలి, మలి దశ లలో క్షేత్రస్థాయిలో ఉద్యమంలో పాల్గొన్న వారి వివరాలు సేకరించి పారదర్శకంగా అర్హుల జాబితా తయారీకి తగు కార్యాచరణ రూపొందించాలని అధికారులను కమిటీ ఆదేశించింది. ఉద్యమకారుల గుర్తింపు ప్రమాణాలు, జైలు శిక్షలు అనుభవించిన వారు, పలు పోలీస్ కేసుల నమోదు, ఉద్యమంలో పాల్గొన్న మేధావులు, కళాకారులు, రచయితలు, ఉద్యోగులు, జర్నలిస్టులు, అడ్వకేట్ లు, విద్యార్థులు, ఆర్.టి.సి కార్మికులు, సింగరేణి కార్మికులు, వారందరిని గుర్తించి, సముచితంగా గౌరవించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడం, అలాగే వారి సేవలు, త్యాగాలకు తగిన గౌరవం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# రాబోవు నామినేటెడ్ చైర్మన్, వైస్ చైర్మన్ పోస్టులను ఎస్సీలకు కేటాయించి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి నిరూపించుకోవాలి..

## మండల అధ్యక్షుడు మొలుగూరి సైదులు..

**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి :**

నడిగూడెం మండలంలో గత 40 సంవత్సరాల క్రిందట మూడు సొసైటీ బ్యాంకులకు ఏర్పడితే ఇప్పటి వరకు కూడా మూడు బ్యాంకుల్లో చైర్మన్లుగా గాని వైస్ చైర్మన్ గా గాని ఎస్సీలకు ఇవ్వకపోవడం చాలా బాధాకరం తక్షణమే నియమించబోయే చైర్మన్ పదవులు ఎస్సీలకు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం కాంగ్రెస్ పార్టీ అంటే దళితులు దళితులు అంటే కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకుంటున్న ఈ ప్రజా పాలనలో మీరు న్యాయం చేయాలంటే నామినేటెడ్ పదవుల్లో ఎస్సీలకు స్థానం కల్పించి మీ చిత్తశుద్ధిని చాటుకోండి.. స్థానిక నడిగూడెం మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో మీఫ్ జిల్లా కన్వీనర్ నవీన్ కుమార్, వీ౹ూరా మండల అధ్యక్షులు మొలుగూరి సైదులు, ఎన్రూరా మండల అధ్యక్షులు గురవయ్య ౹ాఖ విద్యార్థి విభాగం నాగరాజు, వేణుగోపాలపురం వీ౹ూరా గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సతీష్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళల అక్షరాస్యతకు ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది: సర్పంచ్ దున్నా శ్రీనివాస్

**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి**

తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని నిరక్షరాస్యులైన మహిళలను అక్షరాసులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవన్ లో వాలంటీర్లకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో మహిళా సమైక్యాల ద్వారా వయోజనులను గుర్తించి వారికి వాలంటీర్ల ద్వారా చదువు నేర్పించటం జరిగిందన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాలను పురస్కరించుకొని విద్యా విజయోత్సవం సందర్భంగా వాలంటీర్లకు ప్రభుత్వ సర్టిఫికెట్లను ప్రధానం చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం దుర్గాప్రసాద్, మండల సమాఖ్య అకౌంటెంట్ జ్యోతి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు విజయరాణి,కోశాధికారి లత వివో లు, వాలంటీర్లు, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.



# దేవరకొండ ఆర్టీసీ డిపోలో ఘనంగా ఉద్యోగి పదవీ విరమణ సన్మాన సభ

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సహజమని దేవరకొండ డిపో మేనేజర్ విజయ కుమారి అన్నారు.తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ దేవరకొండ డిపోలో సుదీర్ఘ కాలం పాటు విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందిన ఉద్యోగి దంపతులకు డిపో సిబ్బంది, కార్మికులు ఘనంగా వీడ్కోలు పలికారు. శనివారం డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సన్మాన సభలో పదవీ విరమణ పొందిన ఉద్యోగి వెంకటేశ్వర్లు – వెంకటమ్మ దంపతులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సహోద్యోగులు, డిపో అధికారులు మాట్లాడుతూ.. సంస్థ అభివృద్ధిలో సదరు ఉద్యోగి అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. సుదీర్ఘ కాలం పాటు ఎలాంటి మచ్చ లేకుండా, ప్రయాణికులకు సురక్షితమైన సేవలు అందిస్తూ, తోటి సిబ్బందితో ఎంతో స్నేహపూర్వకంగా ఉంటూ ఆదర్శంగా నిలిచారని అభినందించారు. విధి నిర్వహణలో ఆయన చూపిన నిబద్ధత రాబోయే తరాల ఉద్యోగులకు మార్గదర్శకమని పేర్కొన్నారు.?అనంతరం పదవీ విరమణ పొందిన ఉద్యోగి మాట్లాడుతూ.. తన సుదీర్ఘ సర్వీసులో డిపో అధికారులు, తోటి కార్మిక సోదరులు అందించిన సహకారం మరువలేనిదని, సంస్థలో పనిచేయడం ఎంతో తృప్తిని ఇచ్చిందని భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్, వివిధ కార్మిక సంఘాల నాయకులు, సూపర్ వైజర్లు, డిపో సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని, రిటైర్డ్ ఉద్యోగి శేష జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యంగా సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ విజయ కుమారి, అసిస్టెంట్ డిపో మేనేజర్ పడాల సైదులు, మెకానికల్ ఇంజనీర్ కృష్ణయ్య ,ఆర్టీసీ ఉద్యోగులు డ్రైవర్లు కరాకర్లు తదితరులు పాల్గొన్నారు.



# చింతపల్లి తీదేడు సబ్‌స్టేషన్‌లో ఘనంగా మే డే వేడుకలు: తెలంగాణ విద్యుత్ 1104 యూనియన్

**చింతపల్లి దేవరకొండ నీలగిరి వార్త**

చింతపల్లి మండలం తీదేడు సబ్‌స్టేషన్‌లో తెలంగాణ విద్యుత్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో మే డే (కార్మిక దినోత్సవం) వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ డివిజన్ పరిధిలోని యూనియన్ నాయకులు, విద్యుత్ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.?ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మరియు డివిజన్ కార్యదర్శి టి. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. 1104 యూనియన్ సుదీర్ఘ కాలంగా 75 సంవత్సరాలు పూర్తి చేసుకొని, కార్మికుల శ్రేయస్సు మరియు హక్కుల కోసం నిరంతరం పోరాడుతోందని కొనియాడారు. గత ముప్పావు శతాబ్దంగా కార్మికుల సమస్యల పరిష్కారంలో ఈ యూనియన్ కీలక పాత్ర పోషిస్తోందని గుర్తు చేశారు. తమ 1104 యూనియన్ ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా పని చేయదని, కేవలం కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి వాటిని సాధించడమే పరమావధిగా పని చేస్తుందని స్పష్టం చేశారు. అలాగే, ఈ యూనియన్‌లో కేవలం క్షేత్రస్థాయిలో పచేసే కార్మికులు మాత్రమే నాయకులుగా ఎన్నికవుతారని ఆయన ప్రత్యేకంగా పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కార్మికుల సమస్యల పరిష్కారానికి, సమష్టి శ్రేయస్సు కోసం యూనియన్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పునరుద్ఘాటించారు.ఈ వేడుకల్లో రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ శ్రీ కొర్ర వన్‌పాల్, డివిజన్ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, కంపెనీ నాయకులు ఎం. మధుసుధాన చారీ, డివిజన్ కోశాధికారి జి. వెంకటేశ్వర్లు, లైన్ ఇన్‌స్పెక్టర్ వి. ధన్ సింగ్ పాల్గొన్నారు. వీరితో పాటు లైన్ మెన్లు లక్ష్మీపతి, కోట్ల కృష్ణ, సీనియర్ నాయకులు వై. వెంకటేశ్వర్లు, కె. శేఖర్ చారీ, ఎల్. నరేష్, కె. భాస్కర్, బతుక కొండల్, బల్దూరి వెంకట్ వర్మ, శేఖర్, మీటర్ రీడర్, డివిజన్ లీడర్ సాయి వర్మ మరియు సబ్‌స్టేషన్ సిబ్బంది, కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




# దేవరకొండలో ఘనంగా 'ఇందిరమ్మ చీరల' పంపిణీ ప్రారంభం

**మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభమైన కార్యక్రమం**

**జూన్ 2 వరకు 20 వార్డులలో పంపిణీ కౌంటర్లు**

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పురపాలక సంఘం పరిధిలో అర్హులైన మహిళలకు 'ఇందిరమ్మ చీరల పంపిణీ' కార్యక్రమం శనివారం అత్యంత ఘనంగా ప్రారంభమైంది. మున్సిపల్ చైర్మన్ శ్రీమతి పున్న శైలజ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై, తన చేతుల మీదుగా మహిళలకు చీరలను పంపిణీ చేసి ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.

?ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రీమతి పున్న శైలజ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... మొదటి విడతలో భాగంగా పట్టణ పరిధిలోని మెప్మా మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు ఈ చీరలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం, పట్టణంలోని ఫుడ్ సెక్యూరిటీ కార్డు (రేషన్ కార్డు) కలిగి ఉండి, 18 సంవత్సరాలు నిండిన మహిళలందరికీ ఇట్టి చీరలను అందజేయడం జరుగుతుందని ఆమె వివరించారు.పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పంపిణీ ప్రక్రియను సులభతరం చేసేందుకు పురపాలక సంఘంలోని 20 వార్డులలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు చైర్మన్ తెలిపారు. జూన్ 2, 2026 వరకు ఈ కౌంటర్లు అందుబాటులో ఉంటాయని, మెప్మా రిసోర్స్ పర్సన్లు (ఆర్ పిలు) మరియు వార్డులకు కేటాయించిన ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో పంపిణీ అత్యంత పారదర్శకంగా జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. అర్హులైన మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ విశేష కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామదుర్గా రెడ్డి, వైస్ చైర్మన్ జువేరియా తబస్సుమ్, మున్సిపల్ కౌన్సిలర్లు చంద్రకళ, మాధవి, సావిత్రి, సుమలత, పద్మ, అంకులమ్మ, శ్రీకన్య, భవాని, యూనుస్, అజయ్ చంద్ర, సాయిచంద్ర గౌడ్, రూప్ల నాయక్, నవీద్, మెప్మా టీఎంసీ జగమంతు, మెప్మా ఆర్.పీలు మరియు మున్సిపల్ సిబ్బంది, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ...

**నీలగిరి వార్త , గోదావరిఖని :**

రామగుండం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు ఉదయం స్థానిక గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక కార్పొరేటర్ ధూళికట్ట సతీష్ మాట్లాడుతూ, "ప్రజా సంక్షేమం, పారిశ్రామికాభివృద్ధి, సమాచార సాంకేతిక రంగాల విస్తరణలో శ్రీధర్ బాబు గారు రాష్ట్రానికి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమైనవి. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు తెలంగాణను పెట్టుబడుల గమ్యస్థానంగా తీర్చిదిద్దడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇలాంటి నాయకుడు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నాను" అన్నారు.నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ మాట్లాడుతూ, "శ్రీధర్ బాబు ప్రజల మనిషిగా, అంకితభావం కలిగిన నాయకుడిగా రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు. ఆయన జన్మదినం సందర్భంగా నిర్వహించిన ఈ సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు.నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ, "రాష్ట్ర అభివృద్ధి, పారిశ్రామిక పురోగతి, ఐటీ రంగ విస్తరణలో శ్రీధర్ బాబు గారి సేవలు చిరస్మరణీయమైనవి. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి మరిన్ని విజయాలు అందించాలని కోరుకుంటున్నాను" అన్నారు.అనంతరం నాయకులు మంత్రి శ్రీధర్ బాబు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ప్రజాసేవా ప్రస్థానం మరింత విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.



# అమ్మ మాట -- అంగన్వాడీ బాట కార్యక్రమానికి విశేష స్పందన

## ఐదేళ్లలోపు పిల్లలను అంగన్వాడీల్లో నమోదు చేయించాలని సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్ పిలుపు

**నీలగిరి వార్త ;తాండూర్**




మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం మాదారం గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ సెంటర్--3లో గురువారం అమ్మ మాట -- అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్ మీన ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్, ఉప సర్పంచ్ సూరం దామోదర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మణ్ మాట్లాడుతూ, ఐదేళ్లలోపు పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేసి క్రమం తప్పకుండా పంపించాలని గ్రామ ప్రజలకు సూచించారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదల, విద్యాభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళా, శిశు సంక్షేమ శాఖ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, మాతా--శిశు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు యూనిఫాంలు అందించడం ప్రభుత్వ మంచి నిర్ణయమని కొనియాడారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని చిన్నారులు, గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రం పిల్లలకు మరో తల్లి వంటిది. పిల్లల సమగ్ర అభివృద్ధికి ప్రతి తల్లిదండ్రులు అంగన్వాడీ సేవలను వినియోగించుకోవాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కత్తెర్ల రవికుమార్, సౌమ్య, కాంగ్రెస్ నాయకులు మీస శంకర్, ఆనంద్, పుట్ట పోశం, సీపీఐ నాయకులు పోశం, చిన్నారులు, వారి తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై యువత అవగాహన కలిగి ఉండాలి

**సోషల్ మీడియాను విద్యాభివృద్ధి కొరకు మాత్రమే ఉపయోగించాలి**

**యువత,విద్యార్థినులు ప్రశ్నించే సామర్థ్యం పెంపొందించుకోవాలి**

**'స్నేహ' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త మే 30 :**

ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో శనివారం స్నేహ కార్యక్రమాన్ని నిర్వహించగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ యువత, బాలికలు తమ హక్కులు, చట్టాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమాజంలో మహిళల భద్రత, గౌరవం, సమాన అవకాశాల కోసం ప్రభుత్వం అనేక చట్టాలు, పథకాలను అమలు చేస్తోందని, వాటి గురించి తెలుసుకోవడం ప్రతి బాలిక బాధ్యత అని అన్నారు.ప్రస్తుతం సోషల్ మీడియా ప్రభావం అధికంగా ఉన్న నేపథ్యంలో యువత, బాలికలు విద్యాభివృద్ధి, నైపుణ్యాల పెంపుదల, వ్యక్తిత్వ వికాసానికి మాత్రమే సోషల్ మీడియాను ఉపయోగించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే అసత్య ప్రచారాలు, తప్పుడు సమాచారానికి దూరంగా ఉండాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సానుకూల దృక్పథంతో వినియోగించాలని తెలిపారు. విద్యార్థినులు నిర్భయంగా ప్రశ్నించే అలవాటు పెంపొందించుకోవాలని, ప్రశ్నించడం ద్వారా జ్ఞానం పెరుగుతుందని అన్నారు. ఆత్మ విశ్వాసం, నాయకత్వ లక్షణాలు, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. బాల్య వివాహాలు, లింగ వివక్ష, సైబర్




నేరాలు, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండడం అవసరమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు బాలికల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రభుత్వం 33 శాతం రిజర్వేషన్ మహిళలకు కలిపిస్తున్న నేపథ్యంలో యువ బాలికలు గ్రామ స్థాయి నుండి కేంద్ర స్థాయి రాజకీయాల వరకు అవగాహనా చేసుకోవాలని అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ సమావేశాల్లో ప్రజా ప్రతినిధులు మాట్లాడే తీరును నిశితంగా గమనించాలని అన్నారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, ప్రతి బాలిక ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని విద్య, ఉపాధి, సేవా రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి రఘువరన్, సంబంధిత అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ గుర్తింపు పొందిన సిఎన్సి లైన్స్ క్లబ్.

**కమాన్ పూర్ నీలగిరి వార్త.**

రామగిరి మండలం లైన్స్ క్లబ్ అంతర్జాతీయంగా గుర్తింపు పొందింది. దీంతో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కౌన్సిల్ చైర్ పర్సన్ లయన్ ఘట్టమనేని బాబురావు చేతుల మీదుగా క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్‌కు ప్రతిష్టాత్మక "మెల్విన్ జోన్స్ మెడల్" అందుకున్నారు.సమాజ సేవలో విశేష కృషి చేస్తూ ముందంజలో కొనసాగుతున్న లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీకి మరో అరుదైన గౌరవం దక్కింది. క్లబ్ అధ్యక్షులు లయన్ మేకల మారుతి యాదవ్‌కు లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ పేరుతో అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన "మెల్విన్ జోన్స్ మెడల్"ను లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కౌన్సిల్ చైర్ పర్సన్ లయన్ ఘట్టమనేని బాబురావు ఘనంగా ప్రదానం చేశారు.సుల్తానాబాద్‌లోని ఫోటో ఫామ్ రిసార్ట్‌లో జిల్లా గవర్నర్ లయన్ సింహరాజు కోదండరాములు ఆధ్వర్యంలో నిర్వహించిన లయన్స్ కుటుంబ ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లయన్




ఘట్టమనేని బాబురావు, లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రత్యేకంగా అభినందించారు.క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలు, నిత్యావసర సరుకుల పంపిణీ, కంటి ఆపరేషన్లు, నేత్రదాన అవగాహన కార్యక్రమాలు, నేత్రాల సేకరణ తదితర సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు పి ఎస్ టి మరియు డైరెక్టర్స్ డా. శరణ్య యాదవ్, గంట వెంకటరమణ రెడ్డి, టీవీ సురేష్ బాబు, బుదర్తి బుచ్చయ్యలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం క్లబ్‌లో సేవా కార్యక్రమాలతో పాటు నూతన సభ్యుల నమోదు ద్వారా సంస్థ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన అధ్యక్షులు మేకల మారుతి యాదవ్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ మెల్విన్ జోన్స్ మెడల్‌ను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ, తమ క్లబ్ సేవలను గుర్తించి ఇంతటి ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందించిన లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కౌన్సిల్ చైర్ పర్సన్ ఘట్టమనేని బాబురావు, జిల్లా గవర్నర్ సింహరాజు కోదండరాములు మరియు



జిల్లా నాయకత్వానికి క్లబ్ సభ్యుల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గౌరవం క్లబ్‌లోని ప్రతి సభ్యుని సేవా తపనకు దక్కిన గుర్తింపని పేర్కొన్నారు."సేవే లక్ష్యం... సమాజమే కుటుంబం" అనే నినాదంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ మరింత ఉత్సాహంతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుందని ఆయన తెలిపారు.

# ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగికి ఘన సన్మానం

సింగరేణి సంస్థ ఆర్.జి.3 జి.ఎం.కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఉద్యోగ విరమణ పొందిన జిఎం కార్యాలయం నందు డిప్యూటీ సూపరిండెంట్ ( పి.ఏ.టు జి.యం) గా విధులు నిర్వహిస్తున్న ఎలిశెట్టి విశ్వేశ్వర్ ను రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, తోపాటు అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థలో సుమారు 37 సంవత్సరాలు వివిధ హోదాలలో పనిచేసి సంస్థ పట్ల విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు.ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ సుధాకర్ రెడ్డి, ఎస్వోటుజిఎం బండి సత్య నారాయణ, ఇంచార్జ్ ఎస్వో టుజియం పి.రాజారెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, విభాగధిపతులు బి.టి.మురళీ కృష్ణ, రాజేంద్ర కుమార్, ఐలయ్య , అప్సర్ భాష, ఆర్.రాజేశ్వరి, రవి చరణ్, శ్రీ హర్ష, తోపాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




# అభివృద్ధి ప్రదాత శ్రీధర్ బాబు.

**కమాన్ పూర్ (పాలకుర్తి) నీలగిరి వార్త.**

మంథని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత దుద్దిల్ల శ్రీధర్ బాబు అని పాలకుర్తి మండల కన్నాల సింగల్ విండో చైర్మన్ బయ్యపు మనోహర్ రెడ్డి అన్నారు.దుదిల్ల శ్రీధర్ బాబు గారి జన్మదిన వేడుకలు కార్మిక నాయకులు బయ్యపు మనోహర్ రెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు పురస్కరించుకుని కన్నాల సింగల్ విండో చైర్మన్ చైర్మన్ మరియు కార్మిక నాయకులు బయ్యపు మనోహర్ రెడ్డి ఘనంగా నిర్వహించారు.ఇట్టి మహోన్నత కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు రైతులు... పాల్గొన్నారు.



# 11వ వార్డులో ఘనంగా ఇందిరమ్మ చీరల పంపిణీ

**మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన11 వార్డ్ కౌన్సిలర్ ఎస్.కె నవీద్**

**కార్యక్రమంలో పాల్గొన్న వార్డు ఆఫీసర్, అంగన్‌వాడీ టీచర్ మరియు స్థానిక మహిళలు.**

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని 11వ వార్డులో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన 11వ వార్డు కౌన్సిలర్ ఎస్.కె నవీద్ చేతుల మీదుగా వార్డులోని అర్హులైన మహిళలకు చీరలను పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని, మహిళల సంక్షేమానికి తమ వార్డు ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ టి పద్మ, ఆర్ పి హేమలత, వార్డు ఆఫీసర్ జాంగిర్, వార్డుకు చెందిన పెద్ద సంఖ్యలో మహిళలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. చీరలు అందుకున్న మహిళలు ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు.




# మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**చీరలు పంపిణీ చేసిన 9 వ, వార్డ్ కౌన్సిలర్ ముత్యాల చంద్రకళ**

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు హనుమాన్ నగర్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక వారోత్సవం కార్యక్రమాన్ని శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వారోత్సవాల్లో భాగంగా వార్డు కౌన్సిలర్ ముత్యాల చంద్రకళ ఆధ్వర్యంలో స్థానిక మహిళలకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న 'ఇందిరా మహిళా శక్తి' చీరలను పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా కౌన్సిలర్ ముత్యాల చంద్రకళ మాట్లాడుతూ... ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రగతి ప్రణాళికలను అమలు చేస్తోందని, అందులో భాగంగానే మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ ఈ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. వార్డులోని ప్రతి అర్హురాలైన మహిళకు ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తామని ఆమె హామీ ఇచ్చారు.ఈ సంక్షేమ కార్యక్రమంలో కౌన్సిలర్‌తో పాటు ముత్యాల రవి యాదవ్ , ఆర్ పి గౌతమి వార్డ్ ఆఫీసర్
?ముత్యాల రవికుమార్ యాదవ్ ఈ కార్యక్రమంలో రూప్ల, హనుమాన్ నగర్ వార్డుకు చెందిన మహిళలు, కాలనీ పెద్దల వార్డు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# 17వ వార్డులో ఇందిరమ్మ శక్తి చీరల పంపిణీ చేసిన వార్డు కౌన్సిలర్ పొట్ట మధు

**దేవరకొండ నీలగిరి వార్త**


దేవరకొండ పట్టణంలోని 17వ వార్డులో శనివారం వార్డు కౌన్సిలర్ పొట్ట మధు ఇందిరమ్మ శక్తి చీరలను పంపిణీ చేశారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక వారోత్సవాల్లో భాగంగా ఈ చీరలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.మహిళలు ప్రభుత్వం అందించే ఇందిరమ్మ శక్తి చీరలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పి శమా కార్యదర్శి కోశాధికారి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వినాయక్ నగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఏర్పాటు

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**


మల్కాజిగిరి వినాయక్ నగర్‌లోని శ్రీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యులు, కార్మికుల సమక్షంలో సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ జూన్ 8వ తేదీ సోమవారం నిర్వహించనున్న ఆత్మగౌరవ సభకు తమ పూర్తి మద్దతు ప్రకటించారు. అలాగే సభను విజయవంతం చేయడానికి కార్మికులు, సంఘ సభ్యులు అందరూ కలిసి పనిచేయాలని నిర్ణయించారు. ఇటీవల మే 16న కొందరు సెంట్రింగ్ కాంట్రాక్టర్లు చేపట్టిన బంద్ సందర్భంగా తాపీ మేస్త్రీలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు తమను తీవ్రంగా బాధించాయని సభ్యులు తెలిపారు. ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత వ్యక్తులు తాపీ మేస్త్రీలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని నూతన అధ్యక్షుడు జోగు కుమారస్వామి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తాము ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో జోగు శ్రీనివాస్, జి. సైదులు, కె.వి. రాకేష్, బి. బాలనర్సింహం, జి. రాజలింగం, జె. అబ్బన్న, ఆర్. నర్సింహం, ఎం. రమేష్, మొహమ్మద్ సాదిక్, జి. కుమార్, ఇ. గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.నూతన కమిటీ అధ్యక్షుడిగా జోగు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా బి. బాలనర్సింహం బాధ్యతలు స్వీకరించారు.



## ఘనంగా ఎమ్మెల్యే అరెకేపూడి గాంధీ శ్యామలా దేవి దంపతుల వివాహ వార్శికోత్సవ వేడుకలు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**


శేరిలింగంపల్లి ప్రజల ప్రియతమ నాయకులు,నిత్య కృషీవలుడు, పేదల పెన్నిధి, ప్రజా నాయకులు శేరిలింగంపల్లి ఎం ఎల్ ఏ, పి ఏ సి ఛైర్మెన్ అరెకపూడి గాంధీ శ్యామలాదేవి దంపతుల కి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియచేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ రమాదేవి దంపతులు తొలుత వారిని శాలువా లతో సత్కరించి పూల బోకెను అందించారు. వారితో పాటు భాషా , వెంకట్రావు , చక్రపాణి లు పాల్గొని పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. శేరిలింగంపల్లి ఎం ఎల్ఏ, పి ఏ సి ఛైర్మెన్ అరెకపూడి గాంధీ శ్యామలాదేవి ఆదర్శ దంపతులు నిండు నూరేళ్ళు సంతోషంగా ఆయురారోగ్య అష్ట ఐశ్వర్యాలతో, చిరునవ్వులతో సంతోషంగా జీవించాలని మనస్ఫూర్తి గా అ దేవ దేవుడు ని కోరుకుంటున్నట్లు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ రమాదేవి దంపతులు లు తెలిపారు.



## రామప్రభు ఆధ్వర్యంలో ఐదో శనివారం అన్నదానం కార్యక్రమం

**మియాపూర్ నీలగిరి వార్త ..**

అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వరంలో 5వ శనివారం అన్నదాన కార్యక్రమం ను పెద్ద ఎత్తున నిర్వహించారు. అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 5వ శనివారం అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన షేరిలింగంపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రికా ప్రసాద్ చే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం అభినందనీయం అని అన్నార్తుల కి అన్నదానం మహాదానం గొప్ప సేవ అని కొనియాడారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి వారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాలు ఎంతో మందికి ఉపయోగపడుతున్నాయని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పురుషోత్తం, కిరణ్, దయాకర్, తేజ, కరుణాకర్, పాండు,జి. కిరణ్, శ్రీరాములు కాలనీ సభ్యులు, ఏఆర్పీ టీమ్ సభ్యులు, ట్రస్ట్ సభ్యులు మరియు పలువురు సేవా కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికీ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు కృతజ్ఞతలు తెలిపారు.




# ఖర్గే, రాహుల్‌లతో అనిల్ కుమార్ యాదవ్ భేటీ శేరిలింగంపల్లి కాంగ్రెస్‌లో పెరగనున్న జోష్..

### ఢిల్లీలో హైకమాండ్ పెద్దలతో వరుస సమావేశాలు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త :**

శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో సరికొత్త రాజకీయ సమీకరణాలు ఊపందుకున్నాయి. నియోజకవర్గంలో పార్టీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి, క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు అధిష్టానం గట్టి కసరత్తే చేస్తోంది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో కార్యకర్తలను ఏకం చేస్తూ సరికొత్త ప్రణాళికలు సిద్ధమవుతున్న వేళ, శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ ఢిల్లీ పర్యటన స్థానిక రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.వరుస భేటీలతో ఢిల్లీలో హల్‌చల్‌తన ఢిల్లీ పర్యటనలో భాగంగా అనిల్ కుమార్ యాదవ్ నిన్న తెలంగాణ శాసనసభాపతి (స్పీకర్) గడ్డం ప్రసాద్ కుమార్‌తో కలిసి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కాగా, ఈరోజు ఉదయం ఆయన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ కీలక భేటీలలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ ప్రస్తుత పరిస్థితి, క్యాడర్ పనితీరు, భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. బాధ్యతను పెంచిన అధిష్టానం కలయిక.. అనిల్ కుమార్ యాదవ్‌పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే లను కలవడం నాలో మరింత ఉత్సాహాన్ని నింపింది. శేరిలింగంపల్లిలో పార్టీ బలోపేతం కోసం శ్రమించాల్సిన బాధ్యతను ఈ భేటీలు మరింత పెంచాయి అని అనిల్ కుమార్ యాదవ్ తన అధికారిక సామాజిక మాధ్యమాల (సోషల్ మీడియా) ఖాతా ద్వారా వెల్లడించారు.అనిల్ కుమార్‌కు కీలక బాధ్యతలు?ఢిల్లీ వేదికగా జరిగిన ఈ వరుస భేటీల నేపథ్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్‌లో అనిల్ కుమార్ యాదవ్ ప్రాధాన్యత మరింత పెరగనుందని స్పష్టమవుతోంది.



నియోజకవర్గంలో పార్టీని ముందుకు నడిపేందుకు గానూ ఆయనకు అధిష్టానం త్వరలోనే కీలకమైన బాధ్యతలను అప్పగించే అవకాశం ఉందని ఆయన సన్నిహిత వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. హైకమాండ్ పెద్దల ఆశీస్సులు లభించడంతో శేరిలింగంపల్లి కాంగ్రెస్ శ్రేణుల్లో సరికొత్త జోష్ నెలకొంది.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా వంశీ మోహన్ యాదవ్...

### అభినందనలు తెలిపిన భేరి రామచందర్ యాదవ్ ..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా శెట్టి మోహన్ యాదవ్ ఎంపికైన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ అభినందనలు తెలిపారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆశీస్సులతో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్. అరుణ్ కుమార్ నాయకత్వంలో హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ తెలంగాణ రాష్ట్ర జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా షెట్టి వంశీ మోహన్ యాదవ్ ని నియమించగా ఆయనను బేరి రామచంద్ర యాదవ్ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో పర్యటించాల్సిన బాధ్యత షెట్టి మోహన్ యాదవ్ పై ఉందని గుర్తు చేశారు. బిసి కులాలను ఐక్యం చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ కులాల సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. యువత బీసీల రాజ్యాం సాధించే వరకు ఉద్యమ బాట పట్టాలని కోరారు. ఆర్. కృష్ణయ్యను ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బుజ్జసత్యం అధ్యక్షతన మాజీ స్పీకర్ మధుసూదన చారి, బీసీ ఉద్యమ నేతలు నారగోని గౌడ్, యాదవ్ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్, కార్యదర్శి మేకల లలిత యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శ్రీశైలం యాదవ్, నాయి బ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ నాయిని, బీసీ సంఘాలటీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ, జాతీయ బీసీ సంఘం నాయకులు



వెంకటేష్ ముదిరాజ్, మల్లేష్ యాదవ్, రజక సంఘం లాల్ కృష్ణ పరిగి, పద్మశాలి సంఘం కిషోర్, గౌడ సంఘం కిరణ్, యాదవ్ సంఘం కృష్ణ, బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ సిరిపురం హరికృష్ణ చారి, మేదరి మహేంద్ర సంఘం అశోక్, మైనార్టీ సంఘం రఫిక్, బిజీ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాజు, మరియు బీసీ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొని శెట్టి వంశీ యాదవ్ కి శు భాకాంక్షలు తెలిపినారు

# బాటసింగారం రైతు సేవా సహకార సంఘం 58వ, మహజన సభ సమావేశం

### సొసైటీని పూర్తిస్థాయిలో లాభాల బాటలో నడిపించి రైతులకు మేలైన సేవలు అందించడమే తమ లక్ష్యం :సొసైటీ అధ్యక్షులు కొత్త పల్లి జైపాల్ రెడ్డి

**అబ్దుల్లాపూర్మెట్ నీలగిరి వార్త:**

అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని బాటసింగారం రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ 58వ మహాజన సభ సమావేశం శనివారం నాడు స్థానిక వై.ఎన్.ఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సొసైటీ గత ఆరు నెలల కాలంలో సాధించిన ప్రగతి, లాభనష్టాల వివరాలను సభ ముందు ఉంచి సుదీర్ఘంగా చర్చించారు. సొసైటీ పరిధిలో ఉన్న మొండి బకాయిలను ఏ విధంగా వసూలు చేయాలని దానిపై సభ్యులు పలు సూచనలు చేశారు. అదేవిధంగా, గత పాలక వర్గాల హయాంలో జరిగిన 51 ఎంక్వైరీకి సంబంధించిన విషయాలపై కూడా సభలో కూలంకషంగా చర్చించి, సభ ఆమోదం తెలపడం జరిగింది. సొసైటీ ద్వారా గత ఆరు నెలల కాలంలో క్రాప్ లోన్, ఎంటీ లోన్, డెయిరీ లోన్లు పొంది, గడువు ముగియక ముందే సకాలంలో రుణాలను తిరిగి చెల్లించిన ఆదర్శ రైతులకు ఈ వేదికపై ఘనంగా సన్మానం చేశారు. వారికి అవార్డులతో పాటు రూ.5,000 నగదు బహుమతిని అందించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. సొసైటీని పూర్తి స్థాయిలో లాభాల బాటలో నడిపించి, రైతులకు మేలైన సేవలు అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.



# ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగిని సన్మానించిన మున్సిపల్ చైర్పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పురపాలక సంఘం నందు జూనియర్ అసిస్టెంట్ గా పనిచేసి గడుసు దయాకర్ రెడ్డి శనివారం పదవీ విరమణ పొందడం జరిగింది. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ రామదుర్గా రెడ్డి, మేనేజర్ అర్చన, మునిసిపల్ అధికారులు శాలువాలు మరియు షీల్డ్ తో ఘనంగా సన్మాణించడం జరిగింది. భవిష్యత్ లో కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అమరవీరుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి.

## టీపీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కిరణ్

**జయశంకర్ భూపాలపల్లి మే 30నీలగిరి వార్త:**

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో జూన్ 2న నిర్వహించే తెలంగాణ అమరవీరుల సదస్సును విజయవంతం చేయాలని టీ పీ ఎఫ్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా శనివారం కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక మాట్లాడుతూ...మే 26 బెల్లి లలితక్క వర్ధంతి నుండి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 వరకు ప్రజాస్వామిక తెలంగాణ అమరుల వారోత్సవాల జరుపుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా జూన్ 2 రోజున తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున అమరుల వారోత్సవాల ముగింపు సదస్సు సుందరయ్య విజ్ఞాన కేంద్రం దొడ్డి కొమురయ్య హాలు నందు తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి. జిల్లా ఉపాధ్యక్షురాలు కుడిమేత సరస్వతి.కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు అయితే బాపు. జిల్లా నాయకుడు దారకొండ సూర్య శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# పదవీ విరమణ పొందిన కార్మికునికి ఘన సన్మానం.

**కమాన్ పూర్ నీలగిరి వార్త: మే 30.**


సింగరేణి సంస్థలో 39 సంవత్సరాలపాటు సుదీర్ఘకాలం సేవలందించి ఆర్జీ-3 ఓసియం-1లో ఈపీ ఫిట్టర్గా ఉద్యోగ విరమణ పొందిన కార్మిక క్రీడాకారుడు బచ్చ ప్రవీణ్ కుమార్ ను అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, సహోద్యోగులు ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు. శనివారం ఓసియం-1 బేస్ వర్క్‌షాప్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రవీణ్ కుమార్, ప్రభావతి దంపతులను శాలువాలతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ క్రమశిక్షణ, నిబద్ధత, సేవాభావానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు. విధుల్లో తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడంతోపాటు అందరితో స్నేహపూర్వకంగా మెలిగేవారని ప్రశంసించారు. అత్యుత్తమ నైపుణ్యం కలిగిన ఉద్యోగిని సంస్థ కోల్పోవడం నష్టమే అయినప్పటికీ ఉద్యోగ విరమణ అనివార్యమని పేర్కొన్నారు. అనంతరం ఆర్జీ-3, అడ్రియాల ప్రాజెక్టు సీనియర్ క్రీడాకారులు ప్రవీణ్ కుమార్‌ను సన్మానించి షటిల్ రాకెట్‌ను బహూకరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో అధికారులు శంకర్, పాపయ్య, సుధాకర్ రెడ్డి, కాశీ విశ్వేశ్వర్ రావు, నసీర్ అహ్మద్, రఘు కుమార్, సత్యనారాయణ, సాయి స్వరూప్, కార్మిక సంఘాల నాయకులు నక్క రమేష్, సదానందం, క్రీడాకారులు హరికిషన్, ముకేశ్ కుమార్, చంద్రపాల్, శేషగిరి, అల్లం రమేష్, కేఎల్ఎన్ ప్రసాద్, గంధం శ్రీనివాస్, నరసింహారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శివ, బుగ్గాజి, జక్కుల దామోదర్, పూర్ణాకర్, వాసు, రవి, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# బేగంపేటలో ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు

**కమాన్ పూర్ నీలగిరి వార్త: మే 30.**

రామగిరి మండలం బేగంపేట గ్రామంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ నాయకుడు దాసరి శివ ఆధ్వర్యంలో శనివారం బేగంపేట గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను నిర్వహించి రెండు వందల మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో మంథని నియోజకవర్గ అభివృద్ధి శరవేగంగా పరుగులు పెడుతుందని దాసరి శివ పేర్కొన్నారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు మాతంగి సంజీవరాణి కుమార్ ఆర్ట్స్ నేదురు సురేష్ అంకతి కుమార్ సీనియర్ నాయకులు దుర్కి కొమురయ్య చొప్పరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో ఘనంగా ఐటీ మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**పెద్దపల్లి ప్రతినిధి, నీలగిరి వార్త:**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కమ్మగోని చౌదరి గౌడ్ అధ్వర్యంలో ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బస్టాండ్ లోని ప్రయాణికుల కు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చౌదరి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ ఐటీ రంగాన్ని దేశంలోనే నెంబర్ వన్ చేస్తూ రోజుకి 20 గంటలు ప్రజలకు సేవలంది స్తూ ప్రజా నేతగా పేరుపొంది న శ్రీధర్ బాబు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటూ జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి ప్రసాద్,యువజన కాంగ్రెస్ నాయకులు కోల అనిల్ యాదవ్,యువజన కాంగ్రెస్ పెద్దపల్లి మండల ఉపాధ్యక్షు లు అరగొండ రాజ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చంద శంకర్, బొడ్డుపల్లి అశోక్, కీర్తి రాజయ్య, మండ ల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిటవేన వినోద్ యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు గడ్డం సాయి,కీర్తి హరీష్, మద్దుల ప్రశాంత్, కనుకుంట్ల సదానందం, కరుపాకల రవి, వెంకటేష్, గుర్రాల రాజు, సిరిసిల్ల శంకర్, చిటవేన మోహన్,కాంగ్రెస్ నాయకులు బండి మల్లేష్, పోగుల తిరుపతి యాదవ్, రవితేజ, కొయ్యడ నాగరాజు, చింతల కుమార్, సారంగం, శివ గౌడ్, రమేష్, లోకేష్, రాజ్ కుమార్, అజయ్, రంజిత్, ప్రశాంత్, శ్రవణ్ లు పాల్గొన్నారు.



# అంగన్వాడీల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట.

**కమాన్ పూర్నీలగిరి వార్త: మే 30.**

అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది అని కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ అన్నారు. మంథని సీడీపీఓ పుష్పలత ఆధ్వర్యంలో చిన్నారులకు యూనిఫారాలను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వము నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అంగన్వాడి విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేస్తున్నట్లు మంథని ఐ.సి.డి. ఎస్ సీ.డీ.పీ.ఓ ఉప్పులేటి.పుష్పలత అన్నారు. మండల కేంద్రమైన కమాన్ పూర్ లో శనివారం స్థానిక సర్పంచ్ రంగు సత్యనారాయణతో కలిసి చిన్నారులకు స్కూల్ యూనిఫామ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పల్లె అనిత, అంగన్వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి, కుమారి నాగసరోజన తదితరులు పాల్గొన్నారు. పెంచికల్‌పేట్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో చదువుతున్న చిన్నారులకు గ్రామ సర్పంచ్ పల్లె మాధవి-నారాయణ ఆధ్వర్యంలో యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చిన్నారుల విద్యాభివృద్ధి, వారి సంక్షేమం కోసం గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. అంగన్వాడి దశ నుంచే పిల్లల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో యూనిఫామ్‌లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. యూనిఫామ్‌లు అందుకున్న చిన్నారులు ఆనందం వ్యక్తం చేయగా, వారి తల్లిదండ్రులు సర్పంచ్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని ప్రతి చిన్నారి విద్యాభ్యాసానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాము సిద్ధంగా ఉంటామని సర్పంచ్ పల్లె మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఈశ్వరి, కౌసల్య పాల్గొన్నారు.



# లింగంపల్లి గ్రామంలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజి ఎమ్మెల్యే

**చొప్పదండి ని.వ గంగాధర మండలం మే 30నీలగిరి వార్త:**

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన వంగపల్లి గంగారావు 3 రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. ఈ విషాద వార్త తెలుసుకున్న చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ శనివారం మృతుని స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా గంగారావు ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ సాగి మహిపాల్ రావు,దూలం శంకర్ గౌడ్,గడ్డం స్వామి,దూలం హన్మాండ్లు గౌడ్,పల్లెపాటి రంజిత్ తదితరులు పాల్గొని మృతునికి నివాళులర్పించారు.



# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**జయశంకర్ భూపాలపల్లి.మే 30,నీలగిరి వార్త:**

అకాల వర్షాల దృష్ట్యా ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శనివారం ధాన్యం కొనుగోళ్ల పై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్ తో కలిసి పౌర సరఫరాలు, రవాణా, వ్యవసాయ, సహకార, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో పాటు మిల్లర్లు, ట్రాన్స్ పోర్టు కాంట్రాక్టర్లు, పిఏసిఎస్ సీఈఓ లు, ఏపిఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ...,మక్కల కొనుగోలులో రాష్ట్రంలో మన జిల్లా మొదటి స్థానంలో ఉన్నదని, అదే స్పూర్తితో ధాన్యం కొనుగోళ్లలో సైతం వేగం పెంచాలని సూచించారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలని అన్నారం కొనుగోలు కేంద్రాలలో రైతులకు తప్పనిసరిగా ట్రక్ షీట్ ఇవ్వాలని, ధాన్యం కాంటా జరిపిన వెంటనే ట్యాబ్ ఎంట్రి కచ్చితంగా చేయాలని తెలిపారు.ఐరిస్ పద్ధతిని తొలగించి ఓటిపి ద్వారా ధాన్యం కొనుగోలు చేపట్టాలని రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని మరో వారంలోగా కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు జరిగిన వెంటనే రైతులకు ట్రక్ షీట్ ఇవ్వాలని ఆదేశించారు. ట్రక్ షీట్ ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాలలో ఖచ్చితమైన లక్ష్యం ద్వారా ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని స్పష్టం చేశారు.పిఏసిఎస్ సీఈఓలు, ఏపిఎంలు క్షేత్రస్థాయిలో పరిశీలించి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ప్రతి రోజు కచ్చితంగా 8 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు జరిగేలా చూడాలని ఆదేశించారు. లారీలు కొరత ఉంటే ట్రాక్టర్లు ద్వారా మిల్లులకు తరలించాలని అకాల వర్షాలు వల్ల ధాన్యం తడవకుండా ఎత్తైన ప్రదేశాలలో నిల్వ ఉంచాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాలు, సంస్థ రవాణా, డి ఆర్ డి ఓ, సహకార శాఖల అధికారులు, మిల్లర్లు పిఏసిఎస్ సీఈవోలు, ఏపీఎం లు తదితరులు పాల్గొన్నారు.



# హౌస్ లిస్టింగ్ సర్వేకు ప్రజలు పూర్తి సహకారం అందించాలి - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లిప్రతినిధి,నీలగిరి వార్త:**

జనాభా గణన-2027లో భాగంగా నిర్వహిస్తున్న హౌస్ లిస్టింగ్ సర్వేకు ప్రజలు పూర్తి సహకారం అందించి ఎన్యూ మరేటర్లకు వాస్తవ సమాచా రాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కోరారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి శనివారం తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన హౌస్ లిస్టింగ్ సర్వేలో పాల్గొని ఎన్యూమరేటర్‌కు అవసరమై న వివరాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్వే ప్రక్రియ ను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచన లు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ హౌస్ లిస్టింగ్ సర్వే జనాభా గణన-2027లో అత్యంత కీలకమైన దశ అని తెలిపారు. ప్రతి ఇంటి నిర్మా ణం, గృహ సౌకర్యాలు, తాగు నీటి వసతి, పారిశుద్ధ్య సదుపాయాలు, విద్యుత్, వంట ఇంధనం, కమ్యూని కేషన్ సౌకర్యాలు తదితర వివరాలను ఈ సర్వే ద్వారా నమోదు చేస్తారని చెప్పారు. సర్వే ద్వారా సేకరించే సమా చారం ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సంక్షేమ కార్యక్రమాల రూపకల్పనకు ఉపయోగప డుతుందని పేర్కొన్నారు. ఎ న్యూమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు కుటుంబ సభ్యులు పూర్తి స్థాయిలో సహకరించి సరైన వివరాలను అందించాలని కలెక్టర్ సూచించారు. సర్వేలో అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబ డుతుందని, ఈ సమాచారం తో ఏ సంక్షేమ పథకం రద్దు కావడం గానీ, లబ్ధిదారుల అర్హతలు ప్రభావితమవడం గానీ జరగదని స్పష్టం చేశారు. ప్రజలు ఎటువంటి అపోహల కు తావివ్వకుండా సర్వే సిబ్బందికి సహకరించాలని కోరారు. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఎన్యూమరేట ర్లు, పర్యవేక్షకులు నిబంధనల ప్రకారం ప్రతి ఇంటిని సంద ర్శించి వివరాలను నమోదు చేయాలని, సర్వేను పారదర్శ కంగా, నాణ్యతతో నిర్వహిం చాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధి త అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పంట పొలాల్లో చెలరేగిన మంటలు..

## అదుపులోకి తెచ్చేందుకు ఫైర్ సిబ్బంది తీవ్ర యత్నం.

**జయశంకర్ భూపాలపల్లి.మే 30,నీలగిరి వార్త:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామంలో శనివారం ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా పంట పొలాల్లో నిల్వ ఉంచిన కొయ్య కాళ్లకు మంటలు అంటుకుని భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. దీంతో మంటలు వేగంగా వ్యాపించి పరిసర ప్రాంతాలకు వ్యాపించాయి.గ్రామ సర్పంచ్ సరిత వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించడంతో 2 ఫైర్ ఇంజన్లు ఘటన స్థలానికి చేరుకుంది. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకురావడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు.పంట పొలాల్లో చెలరేగిన మంటలు.. అదుపులోకి తెచ్చేందుకు ఫైర్ సిబ్బంది తీవ్ర యత్నం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప్పు సర్పంచ్ లచ్చిరెడ్డి గ్రామస్థులు మంటలు ఆర్పి ప్రయత్నం చేస్తున్నారు



# క్రైస్తవ మతంలోకి మారిన వారికి ఎస్సీ హోదా వర్తించదు

## ఎస్సీ హక్కుల పోరాట సంఘం రాష్ట్ర నేతలు...

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి (సతీష్)**

ఎస్సీ కులాల నుండి క్రైస్తవ మతంలోకి మారిన వారికి ఎస్సీ హోదా వర్తించదనీ, అదే విధంగా అట్రాసిటీ చట్టం వర్తించదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఈ ఎస్సీ హక్కుల పోరాట సంఘం స్వాగతిస్తుందని ఎస్సీ పోరాట సంఘము రాష్ట్రఅధ్యక్షులు మారేడు మోహన్ , రాష్ట్ర నేతలుడాక్టర్ వంశ తిలక్ ,దొంతు మల్ల రాంబాబు లక్ష్మి నారాయణ , లక్ష్మణ్ ,కన్నం శంకర్ అన్నారు.ఎస్సీ హక్కుల పోరాట సంఘం రౌండ్ టేబుల్ సమావేశం శనివారం కరీంనగర్ లో సభాధ్యక్షులు దావు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ ఆర్టికల్ 341, 1950 రాష్ట్రపతి ఉత్తర్వుల ఆధారంగా తాజాగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ను అమలు చేస్తూ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు విధిగా క్రైస్తవ మతంలోకి మారిన ఎస్సీ కులాల వారికి తక్షణమే ఎస్సీ రిజర్వేషన్ సర్టిఫికెట్ ను రద్దుచేసి వారందరినీ బీసీసీ రిజర్వేషన్ కు చెందిన వారిగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఎస్సీ కులాల నుండి క్రైస్తవ మతంలోకి మారినప్పటికీ కూడా ఎస్సి రిజర్వేషన్ ను రద్దు చేసుకోకుండా బీసీసీగా నమోదు చేసుకోకుండా అక్రమంగా కావాలని ఉద్దేశపూర్వకంగా ఎస్సీ రిజర్వేషన్ పొందుతున్న వారందరిపై తక్షణమే వారి ఎస్సీ హోదా రద్దుచేసి అట్రాసిటీ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఆయా రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో గత కొన్ని ఏళ్ల నుండి దళిత క్రైస్తవ పేరుతో కొన్ని సంఘాలు ఏర్పడడం అదేవిధంగా దళిత క్రైస్తవుల పేరుతో సమావేశాలు పెట్టబడుతున్నాయన్నారు. ఇలాంటి సమావేశాలకు సంఘాలకు పూనుకుంటున్న వారందరిపై ఆయా సమావేశాలకు హాజరవుతున్న వారందరి పై చట్టప్రకారం విచారణ జరిపి అందులో ఎవరైతే ఎస్సీలుగా చలామణి అక్రమంగా అవుతున్నారో వారి యొక్క ఎస్సీ హోదా కూడా రద్దుచేసి వారందరిపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఎస్సీ కులాల నుండి క్రైస్తవ మతంలోకి మారినప్పటికీ అలాంటి వారికి ఎస్సీ హోదా రద్దు చేయబడి బీసీసీ గా గుర్తించబడతారని, రాజ్యాంగం స్పష్టంగా చెప్పినప్పటికీ క్రైస్తవ మతంలోకి మారిన ఎస్సీలను గుర్తించే విధానం అత్యంత లోపభూయిష్టంగా ఉండడం చేత మరోవైపు 1976 రాజ్యాంగం 42 వ సవరణ లో చేర్చబడిన సెక్యులర్ అనే పదం వల్ల కూడా ఈ మతం మారిన వారిని గుర్తించడం కష్టతరంగా మారింది. గుర్తించాల్సిన అధికారులు సైతం సరైన నిర్ణయం తీసుకోలేక దొంగలకే తాళాలు అప్పజెప్పాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఈ సెక్యులర్ విధానంలో మత స్వేచ్ఛను కల్పించిన విధానంలో కొన్ని నూతన విధివిధానాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సెక్యులర్ విధానాన్ని అడ్డుపెట్టుకొని మతం మారినప్పటికీ ఉద్దేశపూర్వకంగానే అక్రమంగా ఎస్సీ రిజర్వేషన్ ను పొందుతూ నిజమైన దళితులకు అన్యాయం చేస్తున్నారు. ఇంకా చట్టాల్లో ఈ లొసుగులు ఇలాగే కొనసాగితే



యావత్ దేశంలో నిజమైన దళితులు మరింత అనగదొక్కబడి కిందికి దిగజారిపోయే ప్రమాదం పొంచి ఉందని, ఈ దేశంలో ఎస్సీ కులాలు ఎస్సీ ఉపకులాల యొక్క చరిత్ర అద్భుతమైనది, అమోఘమైనది నాటి వ్యవస్థలో ఉన్న కొందరు దోపిడి దారుల వల్ల ఈ దేశంలో ఎస్సీ కులాలు అంటరానివిగా మారిన మాట వాస్తవం. కానీ హిందూ సనాతన ధర్మంలో ఎస్సీ కులాల ప్రజల ఆచార సంప్రదాయాలు చాలా గొప్పవి. తరతరాలుగా ఎన్నో కష్టాలు నష్టాలు అవమానాలు అపజయాలు ఎదురైనప్పటికీ ఈ దేశానికి ఈ ధర్మానికి వెన్నుముకగా నిలబడిన వ్యవస్థ ఎస్సీ సామాజిక వర్గం. ఎస్సీ కులాలు లేని హిందూ సనాతన ధర్మం మనకు కనపడదని,. ఎస్సీ కులాలు అంతరించిన నాడు ఈ దేశంలో సనాతన ధర్మం ఒంటి కాలుపై నిలబడక తప్పదన్నారు. ఇప్పటికే ఎస్సీలు అంటే క్రైస్తవులు క్రైస్తవులు అంటే ఎస్సీలు అనే విధంగా తయారైన సమాజంలో గత కొంతకాలం నుండి నేటి ఆధునిక ఎస్సీ యువ నాయకత్వం ముందుకు వస్తుండడం ముఖ్యంగా జాతీయవాద సిద్ధాంతంతో పనిచేస్తుండడంతో అసలైన ఎస్సీలు అంటే ఎవరు క్రైస్తవులు అంటే ఎవరనే ఒక తేడా స్పష్టంగా సామాన్య ప్రజలు తెలుసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి వెళ్లిన ఒక కేసుకు సంబంధించిన విషయంలో భారత అత్యున్నత న్యాయస్థానం చాలా స్పష్టంగా మతం మారిన ఎస్సీలకు ఎస్సీ హోదా మరియు అట్రాసిటీ హోదా వర్తించదని తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు.మతం మారిన వారిని గుర్తించడంలో ఉన్న ఇబ్బందులపై రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు వారు ఈ దేశానికి ఒక విధి విధానం అందించాలని కోరుతున్నది ఈ ఎస్సి సంఘాల ఐక్య వేదిక. మతం మారిన వారు స్వయంగా ఒప్పుకుంటే తప్ప మతం మారినట్టు గుర్తించడం కష్టంగా మారిందన్నారు.నిజమైన దళితులను వారి హక్కులను ఆచార సంప్రదాయాలను రక్షించే క్రమంలో సెక్యులర్ మరియు మత స్వేచ్ఛ లాంటి చట్టాల్లో మార్పులు చేర్పులతో అందరికీ ఒకేలా కాకుండా ఎస్సీ రిజర్వేషన్ ను దృష్టిలో పెట్టుకుని నూతన విధానాలను రూపొందించాల్సిన అవసరం అత్యంత ఆవశ్యకమన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం సీపీ గౌష్ ఆలం

## వలస కార్మికుల వివరాలు నమోదు చేయాలి.. సీసీటీఎన్ఎస్ అప్‌లోడ్‌లో అలసత్వం వద్దు

**కరీంనగర్ మే 30నీలగిరి వార్త**

కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే లక్ష్యంగా పోలీస్ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధి నిర్వహణ చేపట్టాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం ఆదేశించారు. కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, డిజిటల్ రికార్డుల నిర్వహణ, క్షేత్రస్థాయి భద్రతా చర్యలపై శనివారం ఆయన అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ?ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ కరీంనగర్ పరిధిలో దాదాపు 1000 మంది వరకు నేపాలీలు వివిధ రంగాలలో పనిచేస్తుండగా, ప్రస్తుతం కేవలం 169 మంది వివరాలు మాత్రమే నమోదయ్యాయన్నారు. ఇతర రాష్ట్రాలు, దేశాల నుండి వచ్చి కూలీలుగా, కార్మికులుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరి పూర్తి వివరాలను ఐడీ కార్డులతో సహా సంబంధిత పోలీస్ స్టేషన్లలో రికార్డు చేయాలని స్పష్టం చేశారు. యజమానులు సైతం తమ వద్ద పనిచేసే వలస కార్మికుల వివరాలను పోలీసులకు అందించాలన్నారు. భవిష్యత్తులో కేసుల పరిశోధన, ట్రాకింగ్ అంతా పూర్తిగా సీసీటీఎన్ఎస్ పోర్టల్‌పైనే ఆధారపడి ఉంటుందని, అందువల్ల స్టేషన్లలో నమోదయ్యే ప్రతి కేసు వివరాలను ఎలాంటి ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, ఇందులో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు. అసాంఘిక శక్తులు, రౌడీ షీటర్ల కదలికలపై స్థానిక పోలీసులు నిరంతర నిఘా ఉంచాలన్నారు. మాల్ఖానా నిర్వహణ అత్యంత పారదర్శకంగా ఉండాలని, ప్రతి వస్తువు రికార్డులలో స్పష్టంగా నమోదు కావాలని ఆదేశించారు. ?ఈ సమీక్షా సమావేశంలో ఏసీపీ సిసిఆర్బి శ్రీనివాస్ జి, ఇన్స్పెక్టర్ సరిలాల్, కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






# మందుబాబులకు అడ్డా. అంబేద్కర్ భవనం

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి ( సతీష్)**

పద్మనగర్ లోని అంబేద్కర్ భవన్‌ను వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి.తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం -- కరీంనగర్ జిల్లా అధ్యక్షుల క్యాదాసి ప్రభాకర్,మాట్లాడుతూ...భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు మీద నిర్మించిన అంబేద్కర్ భవన్‌లు కేవలం కాంక్రీట్ భవనాలు కావు. అవి సామాజిక చైతన్యానికి కేంద్రాలు... యువతకు మార్గదర్శక వేదికలు... అణగారిన వర్గాల ఆశయాలకు ప్రతీకలు.అలాంటి పవిత్రమైన ఆశయాలతో కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన కరీంనగర్ పద్మనగర్ అంబేద్కర్ భవన్ నేడు నిర్లక్ష్యానికి గురై నిరుపయోగంగా మారిపోవడం చాలా బాధాకరం, ఆవేదనకరం, సిగ్గుచేటు.ప్రభుత్వాలు మారినా... అధికారులు మారినా... ఈ భవన్ పరిస్థితి మాత్రం మారలేదు. నిర్వహణ లేక, పర్యవేక్షణ లేక, సరైన కమిటీ లేక ఈ భవన్ నేడు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారుతున్న పరిస్థితి ప్రతి అంబేద్కర్‌వాదిని కలచివేస్తోంది. బాబాసాహెబ్ అంబేద్కర్ విద్య, చైతన్యం, సంఘటిత శక్తి ద్వారా సమాజ మార్పు సాధ్యమని చెప్పిన మహనీయుడు. అలాంటి మహానుభావుడి పేరుతో నిర్మించిన భవన్‌ను ప్రజలకు ఉపయోగపడే కేంద్రంగా తీర్చిదిద్దకుండా ఇలా గాలికి వదిలేయడం ఆయన ఆశయాలకు ద్రోహం చేసినట్లే. భవన్‌ను వెంటనే ప్రజా ఉపయోగంలోకి తీసుకురావాలి. దళిత సంఘాలు , మేధావులకు స్థానం కల్పించాలి.అంబేద్కర్ భవన్‌లో కింది కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలి,నిరుద్యోగ యువతకు ఉద్యోగ శిక్షణ కేంద్రం, విద్యార్థులకు ఉచిత స్టడీ సెంటర్, లైబ్రరీ రాజ్యాంగ అవగాహన సదస్సులు,మహిళా సాధికారత కార్యక్రమాలుయువతకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు, సామాజిక చైతన్య సమావేశాలు,దళిత, బహుజన కళాకారులకు వేదిక,ఇలా చేస్తే మాత్రమే అంబేద్కర్ భవన్ నిర్మాణానికి అసలు అర్థం వస్తుంది. సామాజిక మార్పుకు ఉపయోగపడాలి."చదువు... చైతన్యం పొందు... సంఘటితం అవ్వు..." అన్న బాబాసాహెబ్ పిలుపును నిజం చేయాలంటే అంబేద్కర్ భవన్‌లను చైతన్య



కేంద్రాలుగా మార్చాలి.

# మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు.

**కమాన్ పూర్ నీలగిరి వార్త మే 30.**

కమన్ పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామములో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.కమాన్ పూర్ మండలకాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నూనెటి మల్లిఖార్జున్ ఆధ్వర్యంలో ఐటి మరియుపరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చొప్పరి శేఖర్, పల్లె కనుకయ్య, ఐలవేనా మల్లేష్,దబ్బుట రాజేష్, దాడి ఎల్లయ్య, గోడిశేల రాజు, రమేష్,గోపి తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్పొరేషన్ లో సింగిల్ టెండర్లను వెంటనే రద్దు చేయాలి.

## సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి (సతీష్)**




కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో యుఐడిఎఫ్ నిధులతో చేపట్టిన టెండర్లకు సింగిల్ టెండర్లు మాత్రమే దాఖలు అయినందున వెంటనే వాటిని రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.టెండర్ల ప్రక్రియ పై శనివారం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సిపిఐ నాయకులతో పంజాల శ్రీనివాస్ సమావేశమయ్యారు.

సందర్భంగా పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికలకు ముందు మంజూరైన 50 కోట్ల రూపాయల పనులకు టెండర్లు నిర్వహించిన వాటికి ఆమోదం లభించకుండా అడ్డుపడి కాంట్రాక్టర్లు తిరిగి అన్ని డివిజన్లకు ప్రాధాన్యమిస్తూ టెండర్లు నిర్వహిస్తే వాటిలో 87 టెండర్లలో 69 పనులకు సింగిల్ టెండర్ మాత్రమే దాఖలు కావడం చూస్తుంటే మున్సిపల్ కార్పొరేషన్ లో అవినీతి అక్రమాలు జరిగే అవకాశం ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.నగరంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం కేంద్ర ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేసిందని, పెద్ద మొత్తంలో పనులకు కేవలం ఒక బిడ్ రావడం పలు అనుమానాలకు తావిస్తోందని,టెండర్ ప్రక్రియలో పోటి లేకపోవడం వల్ల ప్రభుత్వానికి నష్టం జరిగే అవకాశం ఉందని,ప్రజా ధనం దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందని , పెద్ద,పెద్ద పనులకు పలువురు కాంట్రాక్టర్లు పోటీపడే అవకాశం ఉన్నా ఈసారి సింగల్ టెండర్ మాత్రమే వేయడం వెనుక ఆంతర్యమేంటో అర్థంకావడం లేదని,నగర ప్రజలకు పలు అనుమానాలు కలుగుతున్నాయని,బిడ్ పక్రియ పారదర్శకత అంశాలపై అధికారులు సమగ్ర విచారణ జరిపించాలన్నారు.అవినీతిరాజ్యమేలుతుందని, అధికారులకు మున్సిపల్ పై పట్టు లేకపోవడం సిగ్గుచేటని, వెంటనే మున్సిపల్ లో దాఖలైన సింగిల్ టెండర్లను రద్దు చేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని పంజాల శ్రీనివాస్ హెచ్చరించారు.కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, టేకు మల్ల సమ్మయ్య,న్యాలపట్ల రాజు, పైడిపల్లి రాజు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు.

**జయశంకర్ భూపాలపల్లి.మే 30నీలగిరి వార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 57వ జన్మదినం పురస్కరించుకొని ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధానకార్యదర్శి మాట్టేవాడ సురేష్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన జన్మదిన కేక్ ను డీసీసీ అధ్యక్షులు బట్టు కర్ణాకర్ కట్ చేసి అనంనామా చేసిన మహోన్నత మైన నాయకుడు శ్రీధరబాబు అంతేకాకుండా దావుస్ నుండి లక్షల పెట్టుబడులు తీసుకవాచి ఈ ప్రాంతంలోని నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన నాయకుడు శ్రీధరబాబు ఇలాంటి పుట్టినా రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుణ్ణి మనస్ఫూర్తిగా ఆ దేవున్ని ప్రార్థించడం జరిగింది.



# ఆకట్టుకున్న కిశోర బాలికల మాక్ పార్లమెంట్.

## ప్రజాస్వామ్య విలువల పెంపుకు దోహదం.

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా శక్తి వారోత్సవాల్లో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ) వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో శనివారం జీడబ్ల్యూఎంసీ కౌన్సిల్ హాల్‌లో స్నేహ సంఘ కిశోర బాలికలతో నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమం పిల్లలను ఆకట్టుకుంది.మాక్ పార్లమెంట్‌లో విద్య, ఆరోగ్యం, భద్రత, ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు, రవాణా, మౌలిక వసతులు, కిశోర బాలికల్లో రక్తహీనత, స్నేహ సంఘాల అవసరం, బాలికల సాధికారత వంటి అంశాలపై చర్చలు, ప్రశ్నోత్తరాలు ఆసక్తికరంగా సాగింది.స్పీకర్, డిప్యూటీ స్పీకర్, ప్రధానమంత్రి, ప్రతిపక్ష నాయకులు, పాలకపక్ష సభ్యులు, రిపోర్టర్లు, తీర్మానాల కమిటీ సభ్యుల పాత్రలను బాలికలు సమర్థంగా పోషిస్తూ పార్లమెంట్ విధానాలను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని బాలికలను అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలు భాగంగా మహిళా వారోత్సవాలలో భాగంగా శనివారం స్నేహ మా పార్లమెంట్ నిర్వహించడమైనది ఈ స్నేహ గ్రూపుల ద్వారా పార్లమెంట్ నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ"కిషోర బాలికల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందించేందుకు మాక్ పార్లమెంట్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయి. విద్య, ఆరోగ్యం, భద్రత, మౌలిక వసతులు వంటి కీలక అంశాలపై బాలికలు నిర్భయంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం అభినందనీయమన్నారు.సమస్యలను గుర్తించడంతో పాటు వాటి పరిష్కారాలపై సూచనలు చేయడం ద్వారా వారి ఆలోచనా సామర్థ్యం, నాయకత్వ నైపుణ్యాలు భవిష్యత్తులో సమాజ అభివృద్ధికి, దేశ నిర్మాణానికి ఇటువంటి చైతన్యవంతమైన యువత ఎంతో అవసరం అన్నారు.స్నేహ అనేది సేఫ్టీ,న్యూట్రిషన్ ,ఎడ్యుకేషన్, హెల్త్ అనే కాన్సెప్ట్ తో ఏర్పాటు చేయడం జరిగింది .యూనిసెఫ్ ఆధ్వర్యంలో ఈ స్నేహ కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్టుగా వరంగల్ జిల్లాలో ప్రారంభించడం జరిగింది దీన్ని 33 జిల్లాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు.ఈ గ్రూప్ ద్వారా పిల్లలకు అవేర్నెస్ కల్పించడం కూడా జరిగింది మన జిల్లాలో ఫ్లాట్షిప్ ప్రోగ్రాం గా చేయడంతో పాటు దేశవ్యాప్తంగా బాలికల సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక



ప్రాధాన్యత ఇస్తుందన్నారు. బాలికలు విద్యతో పాటు ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలి." వారి ఈ సందర్భంగా పిల్లలనుద్దేశించి మాట్లాడారు.ఈ మాక్ పార్లమెంట్ ద్వారా మంచి విషయాలను నేర్చుకున్నా రన్నారు. పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను నిర్భయంగా ప్రస్తావించడంతో పాటు వాటి పరిష్కారాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ఇలాంటి కార్యక్రమాలు ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, సమస్య పరిష్కార నైపుణ్యాలు, ధైర్యంగా మాట్లాడే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.మాక్ పార్లమెంట్‌లో ప్రతిపాదించిన తీర్మానాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించడాన్ని అందరినీ ఆనందాన్ని వెల్లివెరిసేల చేశారు. ఈ సందర్భంగా 'ఉల్లాస్--అమ్మకు అక్షరమాల' కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన వాలంటీర్లు, లెర్నర్లను సన్మానించారు.అనంతరం వైద్య శాఖ సహకారంతో కిషోర బాలికలు, మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు.తదుపరి రాణి రుద్రమదేవి జిల్లా మహిళా సమాఖ్య ప్రత్యేక సాధారణ సమావేశం నిర్వహించి, మహిళలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు4ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జడ్పీ సీఈఓ రాం రెడ్డి, డీఎంహెచ్ఓ సాంబశివరావు, డీఈఓ రంగయ్యానాయుడు, డీడబ్ల్యూఓ రాజమణి, డీపీఎంలు, ఏపీఎంలు, వాజుశ్రా సిబ్బంది, వివిధ గ్రామాల వీఓఏలు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోంది

## మహిళా శక్తి వారోత్సవాలలో భాగంగా మహిళా సమైక్య భవనం లకు శంకుస్థాపన చేసిన.

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.

శనివారం గీసుగొండ మండలం ఎల్కుర్తి హవేలీ, ఆరేపల్లి, చంద్రయ్య పల్లి, గంగాదేవి పల్లి, కొనయమాకులు, విశ్వనాధపురం, ఊకల్ హవేలీ, మరియాపురం, శాయంపేట గ్రామాలలో మహిళా శక్తి వారోత్సవాలలో భాగంగా నిర్మించనున్న మహిళా సమైక్య భవనం లకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని,కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళా సంఘాల వ్యవస్థ ప్రారంభమైనదని, దేశం రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మహిళల ద్వారా సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలోని మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేసిందన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పరిమితిని రూ 5 లక్షల నుండి 10 వరకు పెంచి, బ్యాంకు రుణాల వడ్డీని ప్రభుత్వమే భరిస్తుంది అన్నారు. మహిళలకు ఉచితబస్ ప్రయాణం, పెట్రోల్ బంకులు,సోలార్ విద్యుత్ ఉత్పత్తి, రైస్ మిల్లులు, మహిళా శక్తి సూపర్ బజార్లు, వి హబ్ సెంటర్ ,మహిళా ఉత్పత్తుల మార్కెటింగ్కు అనుగుణంగా ఆధునిక వసతులతో గ్రామ మహిళా భవనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.పరకాల మహిళా డైరీ ఏర్పాటు మహిళలపై పూర్తి నమ్మకంతో ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి మహిళా భాగస్వామ్యం కావాలని కోరారు.రేవంత్ అన్న నాయకత్వంలో మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో శంకుస్థాపనలు మేమే చేస్తాం, ప్రారంభోత్సవాలు మేమే చేస్తాం అని అన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు.మహిళల ఆర్థిక స్వావలంబన, సామాజిక అభివృద్ధికి తోడ్పడే మహిళా సమైక్య భవనాలు ఉపయోగపడతాయన్నారు.మహిళలు అన్ని రంగాల్లో ముందుండి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# విద్యార్థుల సమగ్ర వికాసానికి క్రీడలు, దోహదం.







## సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు.

## ప్రశంసాపత్రాలు, మెడల్స్ అందజేసిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

విద్యార్థుల సమగ్ర వికాసానికి క్రీడలు, దోహద పడతాయనిజీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి, హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా క్యాంప్‌లో పాల్గొన్న విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ఆత్మీయంగా మమేకమై చెస్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, జూడో, యోగా తదితర క్రీడా విభాగాల ప్రదర్శనలను వీక్షించారు. విద్యార్థులతో కలిసి కొన్ని క్రీడా కార్యక్రమాల్లో పాల్గొని వారిని ఉత్సాహపరిచారు.

అనంతరం వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబర్చిన విజేతలకు ప్రశంసాపత్రాలు, మెడల్స్ అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి క్రీడలు, యోగా ఎంతో దోహదపడతాయని అన్నారు. మే1 నుండి నెల రోజుల పాటు నిర్వహించిన ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో చెస్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, జూడో, యోగా తదితర విభాగాల్లో శిక్షణ అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు క్రీడలు, సాంస్కృతిక సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టు భావన పెంపొందుతాయని తెలిపారు. గెలుపు-ఓటములను సమానంగా స్వీకరించే క్రీడాస్ఫూర్తి జీవితంలో విజయానికి పునాది అవుతుందని చెప్పారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు, వారి సామర్థ్యాలను మెరుగుపర్చేందుకు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చేందుకు చక్కటి వేదికగా నిలిచిందని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ ముఖ్య వైద్యాధికారి డాక్టర్ రాజారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రవికుమార్, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, ఎస్ ఎఫ్ ఓ రాజేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ గవర్నర్ ను కలిసిన మాజీ వైస్ ఎంపీపీ

**కమాన్ పూర్ నీలగిరి వార్త మే 30.**

మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను కమాన్ పూర్ మాజీ వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ శనివారం కుమురంభీం ఆసిఫా బాద్ జిల్లా జోడేఘాట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని సికింద్రాబాద్‌కు తిరుగు ప్రయాణం చేస్తుండగా పెద్దపల్లిలో కమాన్‌పూర్ మాజీ వైస్ ఎం.పీ.పి ఉప్పరి శ్రీనివాస్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయకు పుష్పగుచ్ఛం అందించి, శాలువా కప్పి ఘన స్వాగతం పలికిన శ్రీనివాస్ యాదవ్, పెద్దపల్లి జిల్లా సామాజిక, రాజకీయ మరియు అభివృద్ధి అంశాలపై కొద్దిసేపు చర్చించారు. జిల్లాలో యువతకు ఉపాధి అవకాశాలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాల విస్తరణ తదితర అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రజా సేవే పరమావధిగా తీసుకుని పనిచేసే నాయకులు సమాజానికి అవసరమని పేర్కొన్నారు. ఈ మర్యాదపూర్వక సమావేశంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మాజీ గవర్నర్‌ను కలిసిన అనంతరం ఉప్పరి శ్రీనివాస్ యాదవ్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి, సికింద్రాబాద్ ప్రయాణానికి వీడ్కోలు పలికారు.



# మంత్రి శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

**మంథని ప్రతినిధి, నీలగిరి వార్త, మే 30:**

ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్ ఆధ్వర్యంలో మంథని బస్టాండ్ లో ప్రయాణికులకు, ప్రజలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణి చేశారు. యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, జిల్లా ఆర్టిఏ మెంబెర్ మంథని సురేష్ లు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు తెలంగాణ రాష్ట్ర దిక్సూచి గా నిరంతరం రాష్ట్ర, మంథని నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం అందించి పెద్దకొడుకు అయిండని, రోడ్లు, ప్రభుత్వ హాస్పిటల్స్, మౌలిక సదుపాయలు కల్పించి, యూవతకు ఉపాధి కల్పిస్తున్నారని అన్నారు. శ్రీధర్ బాబు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, ఏఎంసీ చైర్మన్ కుడుదల వెంకన్న, విద్యుత్ నియంత్రణ మండలి సభ్యుడు శశిభూషణ్ కాచే, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కౌన్సిలర్లు నూకల కమల్, పెంటరి రాజు, నాయకులు కొండా శంకర్, మంతెన సత్యం, ఆరేళ్ల కిరణ్ గౌడ్, ఆకుల కిరణ్, జాఫర్, ఎరుకల సురేష్, అక్కపాక సది, జనగామ సడవలి,సర్పంచ్ లు, యూత్ కాంగ్రెస్, మహిళ కాంగ్రెస్, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా పారిశుద్ధ కార్మికులకు చీరల పంపిణీ

**నీలగిరి వార్త గోదావరిఖని :**

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు స్థానిక లీగల్ సెల్ చైర్మన్ కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ మహంకాళి స్వామి హాజరై కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ మహిళా కార్మికులకు చీరలు మరియు బట్టల ను పంపిణి చేసారు. కొప్పుల శంకర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రిగా శ్రీధర్ బాబు ఎదగాలని కొప్పుల శంకర్ కొనియాడారు. ఈ కార్యక్రమం లో లీగల్ సెల్ నాయకులు మాదాసు శ్రీనివాస్, ముస్కె రవికుమార్, మహమ్మద్ తాజ్, సీనియర్ న్యాయవాదులు మేడ చక్రపాణి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాల్వా లింగస్వామి, మారేల్లి రాజిరెడ్డి,నాయిని ఓదెలు కార్పొరేటర్ చిదురాల నాగరాజు, న్యాయవాదులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# పుష్కరాలలో అలరించిన భక్తి సంగీత లహరి బృందం కచేరి

**జయశంకర్ భూపాలపల్లి.మే 30,నీలగిరి వార్త:**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న సరస్వతినది అంత్య పుష్కరాలు సందర్భంగా, తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ సహకారంతో పరంపర ఫౌండేషన్ నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ప్రముఖ నేపథ్య గాయని శ్వేతా ప్రసాద్ తన సంగీత విభావరితో భక్తులను అలరించారు.ఆల్ ఇండియా రేడియో టాప్ గ్రేడ్ కళాకారిణిగా గుర్తింపు పొందిన శ్వేతా ప్రసాద్, సంగీత నాటక్ అకాడమీ పురస్కార గ్రహీతగా విశిష్ట సేవలు అందించారు. ఆమె ఇప్పటివరకు రెండు వేలకుపైగా భక్తి, జానపద, సినీ మరియు లలిత గీతాలను ఆలపించి సంగీత రంగంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించారు. ప్రముఖ సినీ నటుడు రక్తకన్నీరు నాగభూషణం మనుమరాలు గా కూడా ఆమెకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ సందర్భంగా ఆమె భక్తి గీతాలు, ఆధ్యాత్మిక కీర్తనలు, లలిత సంగీత గానాలతో పుష్కరాల ప్రాంగణాన్ని భక్తిమయంగా మార్చారు. ఆమె గాత్ర మాధుర్యం, భావవ్యక్తీకరణ, సంగీత నైపుణ్యం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో స్వర సహకారంగా కుమారి చిన్మయి, కుమారి హరి ప్రియ, కుమారి ప్రసిద్ధ, కౌశిక్ పాల్గొన్నారు. వాద్య సహకారంగా కీబోర్డ్‌పై సంతోష్, తబలాపై మోహన్, మృదంగంపై రేణుక ప్రసాద్, రిథమ్ ప్యాడ్‌పై వాచస్పతి తమ ప్రతిభను ప్రదర్శించారు.సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా నిర్వహిస్తున్న ఈ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తి, సంగీతం, సంస్కృతిని సమన్వయం చేస్తూ భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తున్నాయి.



# కైండ్స్ ఇనిషియేటివ్ ఫౌండేషన్ ఆవిర్భావం

**నీలగిరి వార్త: గోదావరిఖని :**

కిండ్స్ ఇనిషియేటివ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తబిత ఆశ్రమం పిల్లలకు స్కూల్ కిట్ల పంపిణీ గోదావరిఖని, మే 30, 2026: "కిండ్స్ ఇనిషియేటివ్ ఫౌండేషన్" (Section 8 Company) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నేడు ఉచిత స్కూల్ కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని తబిత అనాథ ఆశ్రమంలోని పిల్లలకు ఈ కిట్లను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రామగుండం ప్రాజెక్ట్ సిడిపిఓ అలేఖ్య పటేల్ చేతుల మీదుగా ముందుగా స్వచ్ఛంద సంస్థ యొక్క పోస్టర్ను ఆవిష్కరించారు తర్వాత తదుపరి పిల్లలకు కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉన్నత ఆశయంతో కిండ్స్ ఫౌండేషన్ వారు ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. అనాథ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసేలా ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు జరగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కార్యక్ర మంలో దయానంద్ గాంధీ కూడా మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు ఈ యొక్క తబితాలో ఆశ్రమంలో ఆవిర్భవించడం శుభసూచకమని కైండ్స్ ఇనిషియేటివ్ ఫౌండేషన్ మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని వారిని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది అదేవిధంగా నంది మేడారం స్కూల్ ప్రిన్సిపాల్ అయి నటువంటి పద్మ కూడా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను ఇలాంటి పిల్లల మధ్యల నిర్వహించడం మంచి ఆలోచన అని ఇక ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించాలని వారికి మా వంతు సహకారం అంది స్తామని వచ్చిన అతిథులు కిండ్స్ తెలియ




జేయడం జరిగింది ఖఐ ఇనిషియేటివ్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. "విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపి, వారి విద్యాభ్యాసానికి మా వంతు తోడ్పాటు అందించాలనే లక్ష్యంతోనే పదివేల రూపాయల విలువ గల నాణ్యమైన నోట్‌బుక్స్ మరియు స్టేషనరీ పెన్నులు, పెన్సిళ్లు ఇవ్వడం జరుగు తుందని అని తెలిపారు. భవిష్యత్తులో విద్య, ఆరోగ్యం మరియు సామాజిక సేవా రంగాల్లో మరిన్ని వినూత్న కార్య క్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కైండ్స్ ఇనిషియేటివ్ ఫౌండేషన్ డైరెక్టర్స్.సుంచురి రాజశేఖర్ మిట్టపల్లి లిటిల్ గుంటి రవికుమార్ గజ్జల ప్రవీణ్ తోపాటు ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్రనాయక్ తో పాటు పిల్లలు పాల్గొనడం జరిగింది

# శ్రీ ప్రసన్న ఆంజనేయ దేవాలయానికి 100 స్టీల్ ప్లేట్ల విరాళం

## రిటైర్డ్ టీచర్ బీరెల్లి రాజయ్య జ్ఞాపకార్థం కుమారుల సేవా కార్యక్రమం

**నీలగిరి వార్త::తాండూర్**

తాండూర్ మండలం తంగళ్లపల్లి గ్రామంలోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రతి నెల పౌర్ణమి సందర్భంగా నిర్వహించే అన్నవితరణ కార్యక్రమానికి గాను 100 స్టీల్ ప్లేట్లను శనివారం విరాళంగా అందజేశారు. కీ.శే. బీరెల్లి రాజయ్య రిటైర్డ్ టీచర్, ఆసిఫాబాద్ జ్ఞాపకార్థం ఆయన కుమారులు బీరెల్లి శ్రీనివాస్, బీరెల్లి నరేందర్ ఈ ప్లేట్లను ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలను అభినందిస్తూ, అన్నదాన కార్యక్రమాల నిర్వహణకు ఈ విరాళం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.అన్నదాన సేవకు తోడ్పాటుగా దేవాలయానికి 100 స్టీల్ ప్లేట్ల విరాళం అందజేయడం భక్తుల ప్రశంసలు అందుకుంది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు ఒడ్నాల ఆనంద్, కామని శ్రీనివాస్, బియ్యాల నిఖిల్, కుటుంబ సభ్యులు, గందేశ్రీ సత్యనారాయణ, కొంకుముట్టి సత్యనారాయణతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.



# రక్తదానం మరొకరికి ప్రాణ దానం.





**కమాన్ పూంనీలగిరి వార్త: మే 30.**

రక్తదానం మరొకరి ప్రాణదానమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. శనివారం రామగిరి మండలం నాగ పల్లి గ్రామంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న గారి అధ్యక్షతన మెగా రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మాజీ జడ్పీటీసీ ఎల్లే రామ్మూర్తి, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, ఎరుకుల బాబురావు, గ్రామ శాఖ అధ్యక్షులు తీగల సదయ్య నిర్వాహకులుగా వ్యవహ రించారు.ఈ రక్తదాన శిబిరంలో మొత్తం 29 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవతా సేవలో భాగస్వా ములయ్యారు. రక్తదానం చేసిన 29 మంది రక్తదాతలకు ప్రశంసా పత్రాలను అందజేసి మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ వారి సేవలను అభినందించారు. రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే గొప్ప సేవలో భాగస్వాములైన రక్తదాతలను ప్రత్యే కంగా ప్రశంసించారు. నాగేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు తీగల సదయ్య ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో రక్తదాతలకు మరియు పాల్గొన్న వారికి పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం మాజీ జడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, లద్నాపూర్ గ్రామ సర్పంచ్ వనం రామ్‌చందర్‌రావు, నాగేపల్లి గ్రామ సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్, నాగేపల్లి యూత్ అధ్యక్షులు వేగొలపు సంతోష్,నవాబ్‌పేట గ్రామ సర్పంచ్ రొడ్డ మౌనిక కుమార్, ఆదివారంపేట ఇల్లందుల సంజీవ్, మాజీ సర్పంచ్‌లు, అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, అన్ని విభాగాల నాయకులు కార్య కర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, ఉపస ర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుని కుటుంబానికి బీఆర్ఎస్ నేత వ్యాళ్ల హరీష్ రెడ్డి ఆర్థిక సహాయం

## కుటుంబానికి భరోసా కల్పించిన బీఆర్ఎస్ నేతలు...

**నీలగిరి వార్త:,గోదావరిఖని:**

రామగుండం కార్పొరేషన్ 57వ డివిజన్ గోదావరిఖని తిలక్ నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు గులాబ్ ముస్తఫా(అబ్బు) ఇటీవల గుండె పోటు తో మరణించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి శనివారం పార్టీ నాయకులతో కలిసి గులాం ముస్తఫా ఇంటికి వెళ్లారు. కుటుంబాన్ని కలిసి సానుభూతి ప్రకటించారు. వ్యాళ్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి ఉండాలని అన్నారు. ఇదే క్రమంలో ఆ కుటుంబానికి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని సూచించారు. ఫౌండేషన్ తరపున తన వంతుగా చేయూతను అందించినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జహీద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు, బూరుగు వంశీకృష్ణ, చొప్పరి శ్రీనివాస్, పర్ష స్వాతి, రాజకుమార్, కదర్ల శ్రీధర్, టాటా మ్యాజిక్ సది, సార్ల ఉదయ్, కొండ సురేష్, జక్కుల ప్రేమ్ కుమార్, రాజేందర్ తదితరులు



# కరీంనగర్‌లో ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు





## నగరవ్యాప్తంగా కేక్ కటింగ్, సేవా కార్యక్రమాలు, ప్రత్యేక ప్రార్థనలతో కాంగ్రెస్ శ్రేణుల సందడి

**కరీంనగర్ మే 30నీలగిరి వార్త:**

తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ నగరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పలు ప్రాంతాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. నగరంలోని ఇందిరా చౌక్‌లో నిర్వహించిన కార్య క్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ తదితరులు పాల్గొని కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీధర్ బాబు బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచా రని, ఐదు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా సేవలందిస్తూ తెలం గాణ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన ఆయన, తన తండ్రి శ్రీపాదరావు అడుగుజాడల్లో నడుస్తూ ప్రజల ఆదరణ పొందుతున్నారని పేర్కొ న్నారు. ఆయన ఆయురారోగ్యాలతో మరెన్నో ఉన్నత పదవులు అధిరో హించాలని ఆకాంక్షించారు. ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ, రాష్ట్ర విభజనకు ముందు నుంచే ప్రజా సంక్షేమ కార్యక్రమాల ద్వారా శ్రీధర్ బాబు ప్రత్యేక గుర్తింపు పొందారని, భవిష్య త్తులో కూడా ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరుకు న్నారు.జన్మదిన వేడుకల సందర్భంగా ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానం, అంబేద్కర్ స్టేడియం, పాలిటెక్నిక్ పశు వైద్య కళాశాల మైదానం, కోతి రాంపూర్, కోర్టు సర్కిల్, వృద్ధులు--వికలాంగుల ఆశ్రమం, బస్టాండ్ పరిస రాలు, రైతు బజార్ తదితర ప్రాంతాల్లో కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహిం చారు. అలాగే రాగి జావ పంపిణీ, మజ్జిగ పంపిణీ, అన్నదానం, పండ్ల పంపిణీ, ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించి మంత్రి దీర్ఘాయుష్షు కోరారు.ఈ కార్యక్రమాలలో నాయకులు ఆకారపు భాస్కర్ రెడ్డి, కర్ర రాజశేఖర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, చర్ల పద్మ, కొట్టే ప్రభాకర్, మామిడి సత్యనారాయణ రెడ్డి, నిహాల్, దిండిగాల మధు, వేల్పుల వెంకటేష్, గోపు మల్లారెడ్డి, కంరుద్దీన్ బషీరుద్దీన్, గంగుల దిలీప్, అమీర్, అబ్దుల్ బారి, ఫజల్, మాదాసు శ్రీనివాస్, బొబ్బిలి విక్టర్, కుంభాల రాజకుమార్, జొన్నల రమేష్, షబానా, వరదాల లింగమూర్తి, మూల కృష్ణారెడ్డి, హస్త పురం రమేష్, గ్రూపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, హస్త పురం తిరుమల, జమీల్ ఖాన్, శిల్ప, తోట అంజయ్య, మాలోతు మహాలక్ష్మి, నూనె గోపాల్ రెడ్డి, స్వప్న శ్రీ, హైమద్, అజ్మత్, కూన దామోదర్, పోరండ్ల రమేష్, లాయక్, గడప శ్రీనివాస్, జి ఎస్ ఆనంద్, బషీరుద్దీన్, ఖలీముద్దీన్, అందశంకర్, జ్యోతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# టీయూవీ తాండూర్ మండల అధ్యక్షుడిగా నిరంజన్ రావు

## తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధనకు కృషి చేస్తా: నిరంజన్ రావు

**నీలగిరి వార్త::తాండూర్**

తాండూర్ మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు చప్యాల నిరంజన్ రావును తెలంగాణ ఉద్యమకారుల వేదిక (టీయూ వీ) మండల అధ్యక్షుడిగా నియమించారు. ఈ మేరకు టీయూవీ రాష్ట్ర ఛైర్మన్ సత్యనారాయణ, రాష్ట్ర వైస్‌మైన ఉద్యమకారుల హక్కులు సాధించే వరకు తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.మండల అధ్యక్షుడిగా నియమితులైన నిరంజన్ రావు మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



# కరీంనగర్లో కమల దళానికి శిక్షణ.. దిశా నిర్దేశనం చేసిన బిజెపి స్టేట్ చీఫ్ రామచందర్ రావు..

## పశ్చిమబెంగాల్ లో బిజెపి ది చారిత్రక విజయం.

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా బిజెపి ప్రశిక్షణా తరగతుల ప్రారంభోత్సవంలో స్టేట్ చీఫ్ రామచందర్ రావు వ్యాఖ్యలు.పండిత్ దీన్ దయాల్ ప్రశిక్షణ మహ అభియాన్ కరీంనగర్ జిల్లా శిక్షణ తరగతులు శనివారం రోజున తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ లో గల శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో అట్టహాసంగా.ప్రారంభమయ్యాయిశిక్షణ తరగతులను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు జ్యోతి ప్రజ్వలన చేసి ఆరంభించారు. శిక్షణ తరగతుల వేదిక ప్రాంగణం సమీపంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ గ్యాలరీ నీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు , రాష్ట్ర , జిల్లా ముఖ్యనేతలతో కలిసి ప్రారంభించారు. శిక్షణా తరగతులను ఉద్దేశించి రామచంద్రరావు మాట్లాడుతూ ముఖ్యంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా గడ్డ నుంచి ఎంతోమంది కార్యకర్తలు నాయకులు భారతీయ జనతా పార్టీని నిలబెట్టడానికి కృషి చేశారని తెలిపారు. కరీంనగర్ బిజెపి శ్రేణులు పార్టీ కోసం చేస్తున్న పోరాట ప్రతిమ ఎంతో గొప్పదని , ఇక్కడి నాయకత్వ పటిమ కారణంగానే రాష్ట్రంలో ప్రప్రదమంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను కైవసం చేసుకోవడం శుభ పరిణామన్నారు.. ప్రధానంగా భారతీయ జనతా పార్టీ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ సూచించిన "ఏకాత్మ మానవ వాదం" సిద్ధాంతం ప్రాతిపదికన ఏర్పడిన రాజకీయ పార్టీ అని, సిద్ధాంతమే బిజెపి బలమన్నారు. దేశమే మొదటి ప్రాధాన్యం, తర్వాత పార్టీ, చివరన వ్యక్తిగతం అనే భావనతో బిజెపి కొనసాగుతుందన్నారు. ముఖ్యంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన సమగ్ర మానవతావాదం తత్వం నుండే అంత్యోదయ భావన ఉద్భవించిందన్నారు. సమాజంలో అందరికంటే వెనుకబడిన పేదవాడికి సంక్షేమం చేరినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ముఖ్య ఉద్దేశాన్ని సిద్ధాంత రూపంలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ పార్టీకి అందించారన్నారు. పార్టీ సిద్ధాంతాన్ని , భావజాలాన్ని ప్రజల్లోకి తీసుక వెళ్లడంలో ఎందరో కార్యకర్తల కఠోర శ్రమ ఉందని, ప్రాణాలు సైతం త్యాగం చేసి పార్టీని ఈ స్థాయికి తీసుకువచ్చారన్నారు. శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ప్రతి ఒక్క నాయకులు కార్యకర్త పార్టీ సిద్ధాంతాన్ని , భావజాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లడానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ప్రధానంగా పశ్చిమబెంగాల్ లో బిజెపి చరిత్ర సృష్టించిందన్నారు. బెంగాల్ ప్రజలు బిజెపికి చారిత్రక విజయాన్ని అందించారని , ఈ విజయం బెంగాల్ గడ్డపైన పురుడుబోసుకున్న జనసంఘ్ వ్యవస్థాపకులు శామా ప్రసాద్ ముఖర్జీకి ఇది నిజమైన ఘన నివాళులు అర్పిస్తుందన్నారు. దశాబ్దాలు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పరిపాలన తీరు పట్ల ప్రజలు విసిగిపోయారని, దేశం దేశవ్యాప్తంగా ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి మోదీ ప్రభంజనం కొనసాగుతుందని , మూడు రాష్ట్రాలు మినహా దేశమంతా ఎన్డీఏ పాలనే కొనసాగుతుందన్నారు. సబ్ కా సాత్ , సబ్ కా వికాస్ , సబ్ కా విశ్వాస్ , సబ్ కా ప్రయాస్ నినాదంతో, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్నారు. 12 ఏళ్లలో దేశం రూపురేఖల్ని ప్రధాని



మోదీ మార్చేశారని , నేడు భారత దేశం ప్రపంచంతో అన్ని విషయాలలో పోటీ పడుతూ వరల్డ్ లోనే బలమైన శక్తిగా అవతరించిందన్నారు. పెట్రోల్, గ్యాస్ ధరలపై ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టడం సరికాదన్నారు. యుద్ధ కారణంగా అన్ని దేశాల్లో ప్రపంచవ్యాప్తంగా 20 నుండి 80 శాతం ధరల పెరుగుదల ఉంటే , మూడు శాతం మాత్రమే భారత్లో ధరల పెంపుదల జరిగిందనే విషయాన్ని గ్రహించాలన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింట్లో వైఫల్యం చెందిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఏ రంగం బాగుపడింది లేదని ఘాటుగా విమర్శించారు. ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. ముఖ్యంగా హామీలు,6 గ్యారెంటీలకు మంగళం పాడిందన్నారు. పనిచేసిన వారికి ఒకటో తారీకు జీతాలు ఇవ్వడం పరిపాటి అయినప్పటికీ , దీనిపై క్యాబినెట్లో చర్చ చేసి మరి ఒకటో తారీకు జీతాలు ఇస్తామని ప్రకటించి గొప్పగా చెప్పుకోవడానికి కాంగ్రెస్కు సిగ్గుండాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఓ ఫెయిల్యూర్ గవర్నమెంట్ అని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ , బిఆర్ ఎస్ పాలన ప్రజలందరికీ అర్థమైందని , ఆ రెండు పార్టీలకు తెలంగాణలో భవిష్యత్తు లేదని , ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని ఆయన తెలిపారు. అనంతరం వివిధ కాలాంశాలపై బిజెపి రాష్ట్ర నాయకులు అయ్యంగారు ప్రభాకర్ రెడ్డి , దేవకి వాసు దేవా రావు, అల్జాపూర్ శ్రీనివాస్ , బండారి శాంతి కుమార్ , రాణి రుద్రమలు మాట్లాడారు. శిక్షణా తరగతుల్లో బిజెపి నేతలు, మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణారెడ్డి, బోడిగే శోభ, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి , మేయర్ కోలగని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , మాడ వెంకటరెడ్డి , బత్తుల లక్ష్మీనారాయణ , ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి , ప్రశిక్షణ కమిటీ బాధ్యులు గుజ్జ శ్రీనివాస్, ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, చింతం శ్రీనివాస్ , వివిధ విభాగాల ప్రముక్ లు, ప్రబంధక్ లతో పాటు ప్రజా ప్రతినిధులు, జిల్లా బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ శ్రామికన్ పోస్టుల భర్తీ సర్టిఫికెట్ వెరిఫికేషన్ లో ఐటిఐ సర్టిఫికెట్ ఉంటేనే అర్హులని ఇంటర్మీడియట్ ఒకేషనల్ సర్టిఫికెట్ ఉంటే అర్హులు కాదని వారిని కొట్టేశారని దరఖాస్తుదారులు పేర్కొన్నారు.

**నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, మే 30, నీలగిరి వార్త**

హైదరాబాద్ మేడ్చల్ పోలీస్ క్యాంప్ కార్యాలయంలో సర్టిఫికేషన్ వెరిఫికేషన్ లో ఆర్టీసీ తెలంగాణ రాష్ట్రంలో డ్రైవర్ శ్రమకం పోస్టుల భర్తీకి నియామకాన్ని దరఖాస్తుల స్వీకరించింది వాటిలో 20 రోజుల నుండి కండ్లకోయ మేడ్చల్ పోలీస్ ట్రైనింగ్ కాలేజీలు సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుంది. శ్రామికన్ పోస్టుల్లో ఐటిఐ, లేదా ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఎలక్ట్రిషన్ సర్టిఫికెట్ రెండు సంవత్సరాలు కోర్సు చేసి ట్రైనింగ్ పొందిన వాళ్ళు ఉన్నారు ఈ వెరిఫికేషన్ లో ఈ సర్టిఫికెట్ పనికిరాదని పోలీస్ అధికారులు నిర్ధారించి నాట్ క్వాలిఫైడ్ అని పంపిస్తున్నారు. ఇది కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సు ప్రవేశపెట్టింది దాదాపు ఐటిఐ తో సమానం ఈ సర్టిఫికెట్ కేంద్రంలో రైల్వేలో అప్రెంటిస్ కోసం కానీ ఉద్యోగం కోసం కానీ దరఖాస్తు చేసుకుంటే వారి స్వీకరిస్తున్నారు వీడు కూడా అదే విధంగా అప్లై చేసుకుంటే ఆర్టీసీలో కూడా స్వీకరించుకున్నారు సర్టిఫికేషన్ వెరిఫికేషన్ వచ్చేసరికి ఈ సర్టిఫికెట్ పనికి రాదని చెప్తున్నారు ఇది ఎంతవరకు న్యాయమని దరఖాస్తు చేసుకున్న వారు వాపోతున్నారు ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఎలక్ట్రిషన్ సర్టిఫికెట్ తో పాలిటెక్టివ్ కళాశాలలో చదువుకుంటే రెండో సంవత్సరంలో డైరెక్టా జాయిన్ కావచ్చు అలాంటి సర్టిఫికెట్ను ఇది పనికిరాదని ఆర్టీసీ అధికారులు పోలీస్ ఎంక్వయిరీ అధికారులు చెప్పడం చాలా తప్పు లేదా సర్టిఫికెట్ల వెరిఫిక




# ఐసిడిఎస్ ఆద్వర్యంలో అమ్మ మాట అంగన్వాడీ బాట

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో బాగంగాబి ఐసిడిఎస్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గం ఐసిడీఎస్ ప్రాజెక్టు జగిత్యాల భీమారం సెక్టార్ పరిధిలో భీమారం గ్రామంలో అంగన్వాడీ టీచర్ల తో సూపర్వైజర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడీ బాట ర్యాలీ చేయడం జరిగింది 3-6 సంవత్చరాల పిల్లల నమోదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, సెక్టార్ టీచర్స్ పాల్గొన్నారు.సెక్టార్ లో ప్రతి గ్రామలలో అంగన్వాడీ టీచర్స్ సర్పంచుల ఆధ్వర్యంలో కలిపి ర్యాలీలు తీసారు.ప్రతి గ్రామ సర్పంచులు తల్లులు, పిల్లలు అంగన్వాడీ టీచర్స్ శ్యామల స్వరూప ఆశ వర్కర్ కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ మున్సిపల్ కౌన్సిల్ కీలక నిర్ణయాలు.. 52 అజెండా అంశాలకు గ్రీన్ సిగ్నల్!

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

**మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన సాధారణ సమావేశం..**

**ఫంక్షన్ హాళ్లలో ప్లాస్టిక్ ప్లేట్లపై నిషేధం.. 203 మంది పారిశుధ్య కార్మికులకు రూ.5 లక్షల ప్రమాద బీమా**

**బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా 500 సూచిక బోర్డులు ఏర్పాటు**

**వర్షాకాలం ముంచుకొస్తోంది.. మున్సిపల్ యంత్రాంగం అప్రమత్తం కావాలి: చైర్మన్ పుల్కం రాజు**

**రోడ్లపై 'కోనో కార్పస్' చెట్ల తొలగింపు.. స్థానంలో పూలు, నీడనిచ్చే మొక్కలు నాటాలని కౌన్సిల్ తీర్మానం**

**జేసీబీ కొనుగోలు రద్దు.. చెత్త సేకరణ కోసం 4 కొత్త ట్రాలీ ఆటోల కొనుగోలుకు ఆమోదం**

**సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు.. కాలువల పూడికతీత, రోడ్ల మరమ్మతులు ముమ్మరం**

**విలీన గ్రామాల్లో గుంతల రోడ్లకు మోక్షం.. మట్టితో పూడ్చివేత పనులు ప్రారంభం**

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో వేములవాడను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే వార్డుల సమస్యల పరిష్కారం: చైర్మన్ పుల్కం రాజు వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం సుదీర్ఘంగా సాగింది. పట్టణ పరిధిలోని పలు ప్రధాన ప్రజా సమస్యలు, మౌలిక వసతులు, అభివృద్ధి పనులకు సంబంధించిన 52 ప్రాధాన్యత అంశాలను అజెండాలో పొందుపరిచి ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య సుదీర్ఘ చర్చలు జరిపి వాటిని ఆమోదించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ, కార్మికుల సంక్షేమానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వేములవాడ పట్టణంలోని ఫంక్షన్ హాళ్లలో వివిధ శుభకార్యాలు జరిగినప్పుడు ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసుల వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తున్నట్లు సభ ఏకగ్రీవంగా తీర్మానించింది. మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే 203 మంది పారిశుధ్య కార్మికులకు రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు చైర్మన్ వివరించారు. అంతేకాకుండా పట్టణ ప్రధాన రహదారిపై ఉన్న కోనో కార్పస్ చెట్లను తొలగించి, వాటి స్థానంలో పర్యావరణానికి మేలు చేసే పూలు, నీడనిచ్చే వృక్షాలను నాటనున్నట్లు తెలిపారు. గత పాలకవర్గం మున్సిపాలిటీకి జెసిబీ కొనుగోలు చేసేందుకు ఇచ్చిన ఆమోదాన్ని రద్దు చేసి, ప్రస్తుత అవసరాల దృష్ట్యా పట్టణంలో చెత్త సేకరణను మరింత వేగవంతం చేసేందుకు నాలుగు ట్రాలీ ఆటోలను కొనుగోలు చేయాలని ప్రస్తుత పాలకవర్గం నిర్ణయించిందన్నారు.రాబోయే వర్షాకాలం నేపథ్యంలో పట్టణంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై సభలో ప్రధానంగా చర్చించారు. వర్షాకాలం ముంచుకొస్తున్న నేపథ్యంలో పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఆదేశించారు. మురుగు కాలువల్లో నీరు నిల్వ ఉండి దోమలు వ్యాప్తి చెందకుండా, పట్టణ వ్యాప్తంగా పారిశుధ్య నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడటంతో పాటు, కలుషిత నీరు రాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. అంతర్గత రహదారుల మరమ్మతులు, డ్రైనేజీల పూడికతీత పనులను ముమ్మరం చేయాలని, ఎక్కడా వీధి దీపాల సమస్య లేకుండా విద్యుత్ అధికారులు నిరంతరం వార్డులను






పర్యవేక్షించాలని సూచించారు. మున్సిపల్ పట్టణంతో పాటు విలీన గ్రామాల్లో గుంతల మయమైన రోడ్లపై మట్టిని పోసి గుంతలను పూడ్చి వేస్తున్నట్లు వివరించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమివ్వాలని పిలుపునిచ్చారు. పట్టణంలో పారిశుధ్యం లోపించకుండా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పట్టణంలో 500 సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహాయ సహకారాలతో పట్టణ ప్రగతిని ఉరుకులు పరుగులు పెట్టించి, వేములవాడను ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని చైర్మన్ పుల్కం రాజు మీడియాతో మాట్లాడారు ఈ సాధారణ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్తో పాటు వివిధ వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు వార్డుల కౌన్సిలర్లు తమ పరిధిలోని ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా, ప్రాధాన్యత క్రమంలో వాటన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీకి చెందిన వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది కూడ పాల్గొన్నారు.

# తాండ్రియాలలో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో బాగంగా జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని తాండ్యాల గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో బాగంగా అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం తాండ్రయల గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసుకున్న పిల్లలకు విద్యారంభం సర్టిఫికెట్స్ అందజేశారు .అంగన్వాడీ కేంద్రం లో మంచి పోషకాహారం తో కూడిన ఆటపాటల తో విద్య అందిస్తున్నామని అంగన్వాడీ సేవలను అందరూ వినియోగించుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ స్రవంతి కోరారు ఈ కార్యక్రమంలో తాండ్రియాల సర్పంచ్ శివాని ఉప సర్పంచ్ అల్లూరి జనార్ధన్ ,అంగన్వాడీ టీచర్లు వనిత వరలక్ష్మి రమ స్వరూపరాణి ఆయాలు తల్లులు తండ్రులు,పిల్లలు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.





## వేములవాడ పట్టణ మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు 57వ ఆవిర్భావం దినోత్సవం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

యూనియన్ రాష్ట్ర కోశాధికారి గుర్రం అశోక్ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణ మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు57వ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి గుర్రం అశోక్ జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు 9 1970లో ఆవిర్భవించి దేశంలో అనేక రంగాల కార్మికులకు హక్కులకై పోరాటాలు చేసి కార్మిక కర్షకులకు న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి ఎంతో మంది కార్మికులకు మేలు చేసిందని అన్నారు ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు దాటిన తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులకు న్యాయమైన డిమాండ్ నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు మున్సిపల్ కార్మికులు నుండి జెండా ఎత్తడంతో తమ నిరసన ప్రారంభించడం జరిగిందని నెలరోజుల పాటు వివిధ రూపాలలో నిరసనగా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ నెలరోజుల లోపు మున్సిపల్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం ఆలోచన చేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ఆలోపు కనీస వేతనం 26 వేల రూపాయలు స్కిల్ వేతనాలు ఇవ్వాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మెకు కూడా పోవడానికి వెనకాడమని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు సరిపెల్లి నరేష్ ప్రధాన కార్యదర్శి దూబ్బల చేయ రాష్ట్ర నాయకులు కీసర శ్రీనివాస్ జిల్లా నాయకులు కావాలా సత్తయ్య బొట్టు శీను పిట్టల శంకర్ బొడ్డు శ్రీనివాస్ సుంకపాక పరశురాములు సూపర్ శంకర్ వావిలాల మమత మనిషా తోట శంకరవ్వ ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.







# సోషల్ మీడియాకు దూరం పుస్తకాలకు దగ్గర ఉండాలి..

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

- సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలను షేర్ చేయవద్దు..

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

నేటి డిజిటల్ యుగంలో విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ, పుస్తకాలతో స్నేహం చేయడమే లక్ష్య సాధనకు ఏకైక మార్గమని, సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలను షేర్ చేయవద్దని కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మహిళా సంక్షేమ వారోత్సవాల కింద స్నేహ సంఘాల సభ్యుల ద్వారా మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ముందుగా జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు. ఈ సందర్భంగా స్నేహ సంఘాల విద్యార్థులు అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీగా ఏర్పడి స్పీకర్ సమక్షంలో పలు అంశాలపై చర్చించారు. బాల్య వివాహాల నిర్మూలన, బాలికల హక్కులు, విద్య, వివిధ సామాజిక అంశాలపై సుదీర్ఘ చర్చ చేశారు. అందరికీ ఆయా అంశాలపై అవగాహన వచ్చేలా చక్కగా వివరించారు. అమ్మకు అక్షరమాల కింద చదువు నేర్చుకున్న వారిని సన్మానించారు. మాక్ పార్లమెంట్ లో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి నగదు, షీల్డ్ అందించి.. అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన 99 రోజుల కార్యాచరణలో భాగంగా జూన్ 12 వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో పది అంశాల ప్రాతిపదికన కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు తాము ఏ నేపథ్యం నుంచి వచ్చామనే దానితో సంబంధం లేకుండా కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు. నేడు మహిళలు కలెక్టర్లు, ఎస్పీలు, ఇస్రో, నాసా శాస్త్రవేత్తలు, డాక్టర్లు, ఇంజనీర్లుగా రాణిస్తున్నారని అన్నారు.విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, బెల్లం, ఖర్జూర, కోడిగుడ్లు, ఆకుకూరలు వంటి పోషకాహారం తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన ప్రోటీన్లు, విటమిన్లు అందుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందిస్తున్నామని, విద్యార్థులు చదువు మధ్యలో ఆపకుండా ఉన్నత



విద్యాభ్యాసం చేయాలని పిలుపునిచ్చారు. స్నేహ సంఘాల విద్యార్థులు తమకు ఎదురయ్యే ఆర్థిక, ఆరోగ్య సమస్యలపై చర్చించుకోవాలని, ముఖ్యంగా బ్యాంక్ ఖాతాలు తెరవడం, ఆర్థిక నిర్వహణపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఏదైనా సమస్యలు ఎదురైతే వెంటనే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.. మహిళలు, బాలికలు, యువతులు తమ భద్రత కోసం 'షీ టీమ్స్' సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . పాఠశాలలు, కళాశాలలు లేదా పని చేసే ప్రదేశాల్లో ఏదైనా ఇబ్బంది ఎదురైతే వెంటనే 'షీ టీమ్' నంబర్ 87126 56425 కు సంప్రదించాలని సూచించారు. భరోసా కేంద్రం ద్వారా బాధితులకు లీగల్ సాయం, వైద్య సేవలు, మానసిక కౌన్సెలింగ్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా సోషల్ మీడియా ఖాతాలను పబ్లిక్ మోడ్ లో కాకుండా, ప్రైవేట్ గా ఉంచుకోవాలని సూచించారు. జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వైద్యాధికారి రజిత, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రహిత సమాజ నిర్మాణానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం శనివారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన మినీ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించడం జరిగింది.పొగాకు వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక ఆర్థిక దుష్ప్రభావాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, పొగాకు రహిత సమాజ నిర్మాణానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.సిగరెట్లు , ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం అమలును జిల్లాలో మరింత కట్టుదిట్టం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై పోలీస్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖలు సంయుక్తంగా చర్యలు చేపట్టాలని సూచించారు.అన్ని విద్యాసంస్థల్లో టొబాకో ఫ్రీ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ మార్గదర్శకాలను తప్పనిసరిగా అమలు చేయాలని, పాఠశాలల చుట్టూ 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తుల విక్రయాలను పూర్తిగా నిరోధించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాలలు పునఃప్రారంభమైన వెంటనే విద్యార్థులకు పొగాకు వల్ల కలిగే నష్టాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ప్రతి ఎఠశాలలో "టొబాకో మార్షల్స్" వ్యవస్థను ఏర్పాటు చేసి, విద్యార్థుల్లో పొగాకు వినియోగం, ఇతర వ్యసనాల నివారణపై పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు, ర్యాలీల ద్వారా అవగాహన పెంపొందించాలని తెలిపారు.విద్యార్థులు, యువతలో మానసిక ఒత్తిడి, పరీక్షల సమయంలో కలిగే ఆందోళనలు మరియు వ్యసనాల సమస్యలకు పరిష్కారంగా టెలి-మానస్ టోల్ ఫ్రీ నంబర్ 14416 సేవలను విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ నంబర్‌ను అన్ని విద్యాసంస్థల్లో ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.వ్యవసాయ శాఖ రైతులకు పొగాకు పంటలకు ప్రత్యామ్నాయంగా లాభదాయక పంటల సాగుపై అవగాహన కల్పించాలని, ఎన్‌జీఓలు ప్రజల్లో పొగాకు వ్యతిరేక ప్రచార కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.ఫుడ్ సేఫ్టీ శాఖ గుట్కా, పొగరహిత పొగాకు



ఉత్పత్తులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, మెడికల్ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన ర్యాలీలు, ఆరోగ్య విద్యా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.పొగాకు నియంత్రణలో విద్యార్థులు, కుటుంబాలు, సమాజం భాగస్వామ్యం కావడం ద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించవచ్చని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పేర్కొన్నారుఈ సమావేశంలో జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి రవీందర్ , జిల్లా విద్యాశాఖాధికారి, పోలీస్ శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, డిపిఆర్ఓ , ఫుడ్ సేఫ్టీ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు , సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గాంధీ భవన్‌లో పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా వన్-టు-వన్ సమావేశాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా వన్-టు-వన్ సమావేశంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి. శనివారం గాంధీభవన్లో ముఖ్యఅతిథిగా సమావేశంలో పాల్గొన్న వారిలో ఏఐసీసీ ఇన్‌చార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్,టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఉన్నారు. సమావేశాల ఉద్దేశ్యం ప్రకారంగా నిర్దేశించిన విధంగాపార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడం మరియు ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో నిర్వహణ, సమన్వయం, ఎన్నికల సిద్ధతను సమీక్షించడం ప్రధాన ఉద్దేశ్యం.అజెండా అంశాలుగా ఎస్ ఐ ఆర్. మ్యాపింగ్, బి ఎల్ ఏ-2 శిక్షణ,ఎస్ ఎస్ ఏ కమిటీల స్థితి,బిఎల్ఏ జాబితాల తుది పరిశీలన మరియు సమావేశంలో పాల్గొన్నవారు,పార్లమెంట్ కోఆర్డినేటర్లు,జిల్లా అధ్యక్షులు,మ్మెల్యేలు,అసెంబ్లీ కోఆర్డినేటర్లసమావేశాల షెడ్యూల్ ఈ సమావేశాలు ఉదయం 10:00 గంటల నుండి ప్రారంభమై దశలవారీగా నిర్వహించబడతాయి.ఆదిలాబాద్, పెద్దపల్లి, కరీంనగర్,నిజామాబాద్జహీరాబాద్, మెదక్,మల్కాజ్గిరి, సికింద్రాబాద్, హైదరాబాద్, చేవెళ్ల, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నల్లగొండ, భోంగిర్, వరంగల్మహబూబాబాద్, ఖమ్మం, జిల్లాల అన్ని డిసిసి కార్యదర్శులు,కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.





## రిటైర్డ్ పెన్షనర్లకు 2000 కోట్లు ఇస్తామని ప్రకటించిన డబ్బులు ఎక్కడ ఎవరికిచ్చారు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అడిషనల్ సెక్రెటరీ జనరల్ జనపాల వెంకటయ్య ప్రభుత్వం జిపిఎఫ్ 100% చెల్లించామని ప్రకటన చేసింది. ప్రభుత్వము వంద రోజుల్లో 6 వేల కోట్లు చెల్లిస్తామని అంటే ఈనెల 2000 కోట్లు చెల్లించాల్సింది. మరి 2000 కోట్లు ఎవరికి ఇచ్చారు ప్రభుత్వం బాధ్యత వహించి శ్వేత పత్రం విడుదల చేయాలి .ఏ జిల్లాలో చూసిన ఎవరికి రాలేదని మాట తప్ప 100% ఎవరికి రాలేదు. రిటైర్మెంట్ బకాయిలు వస్తాయని ఎదురుచూస్తూ కనులు కాయలు కాచేలా ఎదురుచూస్తూ ఉన్న రిటైర్డ్ ఉద్యోగులు మనో ధైర్యం కోల్పోయి మా డబ్బులు రాలేదని ఆవేదనతో ఆక్రందనతో చనిపోతే ఎవరు



బాధ్యత, ప్రభుత్వం బాధ్యత వహించాలి. ఇటువంటి అసత్య ప్రచారం మానివేయాలి. రిటైర్మెంట్ ఉద్యోగులను ప్రజల్లో పలచన చేసే ప్రక్రియ ప్రభుత్వం చేస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం అందరికీ ఏక మొత్తంలో 2024 మార్చి నుండి సీరియల్ నెంబర్ ప్రకారం అన్ని పద్దులు విడుదల చేయాలి .జిపిఎఫ్ గాని జి ఐ ఎస్, గాని లీవ్ ఎన్కాష్మెంట్, గ్రాడ్యుటి, కంటేషన్ గాని అన్ని పద్ధతులు ఏక మొత్తంలో సీరియల్ నెంబర్ ప్రకారం చెల్లించే బాధ్యత ప్రభుత్వం వహించాలి .కానీ అన్ని ఇస్తున్నమంటూ పెన్షన్ దారులను బకాయిదారులను మభ్యపెట్టడం సరైన విధానం కాదు. అప్పులు ఇచ్చినవారు నీకు డబ్బులు ఇచ్చినా మాకు ఇవ్వడం లేదంటూ రిటైర్మెంట్ ఉద్యోగుల దగ్గర గోల చేసేపరిస్థితులు ఉన్నాయి. కాబట్టి ప్రభుత్వం సీరియల్ నెంబర్ ప్రకారము 2024 మార్చి నుంచి సీరియల్ నెంబర్ ప్రకారం చెల్లించి రిటైర్డ్ ఉద్యోగులను ఆదుకోవాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అదనపు సెక్రటరీ జనరల్ జనపాల వెంకటయ్య అన్నారు

## 'రహదారి వీరుల' పథకంపై కలెక్టర్ సమీక్ష

### ప్రమాద బాధితులను కాపాడితే రూ. 25,000 బహుమతి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రహదారి ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడేందుకు ఉద్దేశించిన 'రహదారి వీరుల' (రహవిర్) పథకాన్ని జిల్లాలో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఈ పథకం అమలు తీరు పై ఉన్నతాధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రహదారి ప్రమాదం జరిగిన వెంటనే జిల్లా ప్రజలు తక్షణమే స్పందించి బాధితులకు సాయం చేయాలని, ప్రతి ఒక్కరూ 'రహదారి వీరులు'గా మారాలని పిలుపునిచ్చారు. ప్రమాదంలో ఉన్నవారిని సకాలంలో కాపాడిన వారికి ప్రభుత్వం తరఫున రూ. 25,000 నగదు బహుమతి అందజేస్తామని ప్రకటించారు.జిల్లా



స్థాయి కమిటీ ఏర్పాటుఈ పథకాన్ని పారదర్శకంగా పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో 'డిస్ట్రిక్ట్ అప్రిసియేషన్ కమిటీ' ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తుండగా, సభ్యులుగా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్, జిల్లా రవాణా అధికారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బాధ్యతలు నిర్వర్తిస్తారని ఆయన వెల్లడించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు, బాధితులకు తక్షణ వైద్యం అందేలా చూసేందుకు ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

# వరద బాధితులకు అండగా నిలిచిన యూఎస్‌టీ సంస్థ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

యూఎస్‌టీ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద 600 డిజాస్టర్ ఫ్లడ్ రిలీఫ్ కిట్లను వరద ప్రభావిత కుటుంబాలకు పంపిణీ చేసిందని, తద్వారా అత్యవసర సమయంలో వారికి ఉపశమనం లభించిందని కలెక్టర్ తెలిపారు.సంస్థ అందించిన సహాయక కిట్ల పంపిణీని, వారి సేవలను కలెక్టర్ ప్రశంసాపత్రాల ద్వారా గుర్తించారు.వరద బాధితులకు సమర్థవంతంగా సహాయక కార్యక్రమాలు నిర్వహించినందుకు వారికి అభినందనలు తెలిపారు.వరద బాధితులకు అండగా నిలిచిన యూఎస్‌టీ సంస్థ. కలెక్టర్ ప్రశంసలు గత ఏడాది జిల్లాలో సంభవించిన వరదల సమయంలో బాధితులకు అడగా నిలిచిన హైదరాబాద్‌కు చెందిన యూఎస్‌టీ సాఫ్ట్‌వేర్ సంస్థ ప్రతినిధులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం అభినందించారు.గత ఏడాది జిల్లాలో సంభవించిన వరదల సమయంలో బాధితులకు అండగా నిలిచిన హైదరాబాద్‌కు చెందిన యూఎస్‌టీ సాఫ్ట్‌వేర్ సంస్థ ప్రతినిధులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం అభినందించారు. సంస్థ అందించిన సహాయక కిట్ల పంపిణీని, వారి సేవలను కలెక్టర్ ప్రశంసాపత్రాల ద్వారా గుర్తించారు.గత ఏడాది జిల్లాలో సంభవించిన వరదల సమయంలో బాధితులకు అండగా నిలిచిన హైదరాబాద్‌కు చెందిన యూఎస్‌టీ సాఫ్ట్‌వేర్ సంస్థ ప్రతినిధులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం అభినందించారు. సంస్థ అందించిన సహాయక కిట్ల పంపిణీని, వారి సేవలను కలెక్టర్ ప్రశంసాపత్రాల ద్వారా గుర్తించారు.యూఎస్‌టీ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద 600 డిజాస్టర్ ఫ్లడ్ రిలీఫ్ కిట్లను వరద ప్రభావిత కుటుంబాలకు పంపిణీ చేసిందని, తద్వారా అత్యవసర సమయంలో వారికి ఉపశమనం లభించిందని కలెక్టర్ తెలిపారు. సమాజ సేవ పట్ల సంస్థకు ఉన్న నిబద్ధతను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.కార్యక్రమంలో యూఎస్‌టీ సీఎస్ఆర్ అంబాసడర్ తిరుమల విజయ్ కుమార్, వాలంటీర్లు రాధికా పెరుమాళ్, షాహుల్ సయ్యద్, సురేంద్రనాథ్ తిరునగరం, బిక్షపతి ఎండ్లా చేసిన సేవలను కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. వరద బాధితులకు సమర్థవంతంగా సహాయక కార్యక్రమాలు నిర్వహించినందుకు వారికి అభినందనలు తెలిపారు.అనంతరం జరిగిన సమావేశంలో విద్య, వైద్యం, డిజిటల్ మౌలిక వసతులు, నైపుణ్యాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి వంటి రంగాల్లో భవిష్యత్తులో సీఎస్ఆర్ కార్యక్రమాలను విస్తరించే అవకాశాలపై చర్చించారు. జిల్లా అభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాల్లో యూఎస్‌టీ సంస్థ సహకారాన్ని కొనసాగించాలని కలెక్టర్ కోరారు.సమాజాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి దోహదపడే కార్యక్రమాల్లో జిల్లా పరిపాలనతో కలిసి భవిష్యత్తులో మరింత విస్తృతంగా పనిచేయాలని ఆకాంక్షిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.



# తాండూర్ యువకుడి ప్రతిభకు రాష్ట్ర స్థాయి గుర్తింపు

## టీజీ ఈసెట్ మైనింగ్ విభాగంలో రాష్ట్రంలో రెండో ర్యాంకు సాధించిన మహమ్మద్ ఖాజీముద్దీన్

**తాండూర్; నీలగిరి వార్త:**



తాండూర్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ ఖాజీముద్దీన్ టీజీ ఈసెట్-2026 ఫలితాల్లో మైనింగ్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించి అరుదైన ఘనతను అందుకున్నారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన ఆయన ఈ విజయంతో తాండూర్ మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు. బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మైనింగ్ డిప్లమా తృతీయ సంవత్సరం పూర్తి చేసిన ఖాజీముద్దీన్, కఠోర శ్రమ, పట్టుదలతో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకు సాధించారు. ఆయన తండ్రి మహమ్మద్ ఖలీముద్దీన్ తాండూర్‌లో చిరు వ్యాపారిగా జీవనం సాగిస్తున్నారు.పరిమిత వనరులు ఉన్నప్పటికీ విద్యపై దృష్టి సారించి రాష్ట్రంలో రెండో ర్యాంకు సాధించడం విశేషమని పలువురు కొనియాడుతున్నారు. ఖాజీముద్దీన్ విజయంపై మండల ప్రజాప్రతినిధులు, మైనారిటీ నాయకులు, విద్యార్థులు, యువత హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.


# అధిక జ్యేష్ఠమాస పౌర్ణమి పర్వకాలములో సామూహిక శ్రీ రమా సమేత సత్యనారాయణ స్వామి వ్రత పూజా కథాశ్రవణ మహోత్సవ కార్యక్రమము

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ధార్మిక,ఆధ్యాత్మిక భక్తమహాశయులందరికి సవినయముగా నమస్కరించి తెలియజేయునది ఏమనగా తెలంగాణ కాణిపాక వరసిద్ధి వినాయకుడిగా భక్తులందరిచేత కొలువబడుతున్న మన కామారెడ్డి పట్టణము పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీలో కొలువైన శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రములో ప్రతీ నెల పౌర్ణమి రోజున సాయంకాలము జరిగే సామూహిక శ్రీ రమా సమేత సత్యనారాయణ స్వామి వ్రత పూజామహోత్సవము తేదీ:31-05-2026 ఆదివారము రోజున అధిక జ్యేష్ఠమాసమున సాయంకాలము 6 గంటల నుండి రాత్రి 7:30 గంటల వరకు భక్తులందరి చేత వైభవముగా జరుగును.కావున అధికస్య అధికం ఫలం అన్నట్లు అధిక మాసములో జరిగే ఇట్టి కార్యక్రమములో భక్తమహాశయులు అధిక సంఖ్యలో పాల్గొని భగవత్ కృపకు పాత్రులు కాగలరని మాయొక్క సవినయ ప్రార్థన. సత్యనారాయణ వ్రతములో పాల్గొనేవారు అరగంట ముందుగా దేవాలయానికి వచ్చి పూజాసామాగ్రి ఏర్పాటుచేసుకోగలరు.వ్రతములో పాల్గొనేవారు తమ వెంట పూజాసామాగ్రి తీసుకొని రాగలరు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులు అని
మరిన్ని వివరాలకై ఆలయ కమిటి వారిని సంప్రదించగలరు.

యజ్ఞం సంపత్కుమార శర్మ
(ప్రధానార్చకులు)
సెల్:8885299917

ఆలయ కమిటి :
1 సుతారి అంజయ్య (అధ్యక్షులు)
సెల్:9441954494
2.బొంబోతుల రవీందర్ గౌడ్ (ప్రధాన కార్యదర్శి)
సెల్:9951053181
3 బెల్దె విశ్వనాథం (కోశాధికారి)
సెల్:9848149611



మరియు కార్యవర్గ సభ్యులు తెలియజేశారు.

# ఫిట్ సెక్రటరీ ఆధ్వర్యంలో మంత్రి పుట్టినరోజు వేడుకలు

**కమాన్ పూంనీలగిరి వార్త: మే 30.**

సింగరేణి సంస్థ ఆర్జీ టు పరిధిలోని వకీల్ పల్లె గాని ఫిట్ సెక్రటరీ గోపాల భూమయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు యొక్క జన్మదిన వేడుకలు కమాన్ పూర్ క్రాస్ రోడ్డు గుండారం వద్ద శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పలువురు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికెపి ఫిట్ సెక్రటరీ గోపాల భూమయ్య, ఆధ్వర్యంలో గుండారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పిడుగు శంకర్, ఉండాల మాజీ సర్పంచ్ లు ఆకుల ఓదెలు,పిడుగు నరసయ్య, అడువాలా చంద్రయ్య, గుండారం మాజీ ఉపసర్పంచ్ అంబిరి రాజేందర్, వార్డు సభ్యులు దామర దేవయ్య, బొడ్డు రవి, పిడుగు ఎల్ఐసి సది . నాయకులు ముదాం కొమురయ్య,, ముకుంద శ్రవణ్, వడ్లకొండ మల్లేష్,వడ్లకొండ అభి, తదితరులు పాల్గొన్నారు.




# ఆడబిడ్డల కష్టాలు పట్టించుకోని మంత్రి శ్రీధర్ బాబు

**-33నెలలుగా మాతాశిశును ఎందుకు సందర్శించలేదో జవాబు చెప్పాలే**

**- రెండు లక్షలు ఆదా చేయని మీరు మహిళలను కోటీశ్వరుల్ని చేస్తరా**

**-మంథని ఎమ్మెల్యే ఈ ప్రాంత బిడ్డ కాకపోవడమే అన్ని అనర్థాలకు ముఖ్య కారణం**

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మంథని ప్రతినిధి,నీలగిరి వార్త:, మే 30:**

పేదింటి ఆడబిడ్డల కాన్పు కష్టాలను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పట్టించుకోవడంలేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. మంథని పట్టణంలోని మాతా శిశు ఆస్పత్రిని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శనివారం సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏడాన్నర క్రితం తాము మాతా శిశు ఆస్పత్రిని సందర్శించి డాక్టర్లను నియమించాలని విజ్ఞప్తి చేశామని గుర్తు చేశారు. రెండున్నర సంవత్సరాలుగా మాతా శిశు ఆస్పత్రిని కనీసం పట్టించుకోకుండా ఈ ప్రాంత ఆడబిడ్డల కష్టాలను ఏ మాత్రం గమనించకుండా 33నెలల సమయాన్ని మంత్రి శ్రీధర్ బాబు వృధా చేశారని ఆయన మండి పడ్డారు. మంథని మట్టితో సబంధం లేకుంటే నాయకుడు ఈ విధంగానే ఉంటుందని, ఈ ప్రాంతంతో బంధుత్వం లేకపోవడం, ఏ వ్యక్తితో సంబంధం లేకపోవడం వల్లనే ఇవాల దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ ఆస్పత్రి గురించి ఆలోచన చేయడం లేదన్నారు. పరిపాలన అంటే నీ కుటుంబానికి ఆస్తులు సంపాదించుకోవడం కాదని, నీకో పదవి నీతమ్ముడికో పదవి రావడం, మీ కార్లకు వెనుకా ముందు పోలీస్ ఎస్కార్ట్‌లు పెట్టుకోవడం కాదని, మీకు ఓటు వేసిన ప్రజల కష్టాలు తీర్చడానికి దేశంలో ప్రజాస్వామ్యం హక్కునిచ్చిందని గుర్తెరుగాలన్నారు. మూడు ఓట్లు ఉన్న కుటుంబానికి 40ఏండ్లు అధికారం ఇచ్చారని, మరో 40ఏండ్లు అధికారం ఇచ్చినా ఈ ప్రాంతంపై దుద్దిళ్ల కుటుంబానికి ప్రేమ పెరుగదన్నారు. ఈ ప్రాంత ప్రజలతో ఓటు సంబంధం తప్ప పేగు సంబంధం కాదన్నారు. ఇంత పెద్ద ఆస్పత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నా కానీ డాక్టర్లు లేరని, అసలు జిల్లా కలెక్టర్ ఏం చేస్తున్నారని, మంత్రికి అయితే అసలు సోయి లేదని ఎద్దేవా చేశారు. ఇంత పెద్ద పదవి వస్తే ఈ ప్రాంత ప్రజల ఓట్లతో వచ్చిందని గుర్తిస్తలేదని, మంథని గడ్డ మీద పుట్టిన రెండు లక్షల ముప్పవేల మందిలో మూడు ఓట్లు మాత్రమే ఉన్నవని గ్రహించాలన్నారు. ఈనాడు మేం మాట్లాడగానే ఈ మట్టిలో పుట్టిన మా బీసీ ఎస్సీ బిడ్డలతో తిట్టిపిస్తాడని అన్నారు. మంథని మార్కెట్‌కు వస్తున్నా లారీలను పెట్టండని చెప్పితే లారీలు రావా అని ప్రశ్నించారు. ఎక్కడ కాంటాలు పెడుతుండ్లో, ఎక్కడ లారీ వస్తున్నయో మీరు తిరుగితే తెలుస్తాయి కదా అన్నారు. ఎక్కడైతే తాము తిరుగతమో అక్కడ మచ్చుకు తునకగా చూపిస్తున్నారే తప్ప పూర్తి స్తాయిలో పనులు చేయడం లేదన్నారు. ఇప్పటి వరకు మాతాశిశు ఆస్పత్రికి ఎందుకు సందర్శించలేదో సమాజానికి సమాధానం చెప్పాలన్నారు. డాక్టర్లు ఉంటుండ్లా లేరా అని తెలుసుకునే ఆలోచన ఎందుకు చేయడం లేదన్నారు. మీరు తెలుసుకోక పోయినా మమ్మల్ని తిట్టే వాళ్లను పంపించాలన్నారు. మేము వాళ్ల బిడ్డల కోసమే ఆలోచన చేస్తున్నమని, ఒక్క డెలివరీ కోసం ప్రైవేటు ఆస్పత్రికి పోతే రెండు లక్షల వరకు ఖర్చు అవుతాయన్నారు. పేదోడికి రెండు లక్షలు మిగులుతయని అన్నారు. ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేస్తమని గొప్పలు చెప్తోందని, ఇక్కడ మీరు రెండు లక్షలు ఆదా చేయడం లేదు కానీ ఇంకా కోటీశ్వరులను ఎలా చేస్తారని ఆయన విమర్శించారు. ఇంత పెద్ద ఆస్పత్రి నిర్మించి అన్ని సౌకర్యాలతో మీకు అప్పగిస్తే మెయింటనెన్స్ చేసే తెలివిలేని మూర్ఖులని ఆయన ఎద్దేవా చేశారు. మీలా టూరిస్టుల్లా వచ్చి పోయే వాళ్లం కాదని, ఇక్కడ మాకు పేగు సంబంధం ఉందన్నారు. కులమాతాలకు అతీతంగా వరుసలతో పిలుచుకునే ఆప్యాయతలు ఉన్నాయన్నారు. ఓడిపోయిన తర్వాత ఇంట్ల పోయి పడుకోలేదని ప్రజల కోసమే పో అని ప్రశ్నించారు. ఖబర్దార్ ప్రజలను అప్రమత్తం చేస్తం అనునిత్యం నిన్ను వెంటాడుతమని హెచ్చరించారు. ఏకైక వ్యక్తిగా అనునిత్యం ఇక్కడ మాట్లాడుతుంటే నా గొంతు నొక్కయడానికి అనేక కుట్రలు చేస్తున్నారని, ఏ విధంగా అంతమొందించాలే, ఏ విధంగా కటకటాల వెనక్కి పంపించాలనే ఆలోచన చేస్తున్నారని అన్నారు. తుది శ్వాస ఉన్నంత వరకు నియోజకవర్గంలో 80శాతం పైబడి ఉన్న మా వర్గాల్లో చైతన్యం కోసం వాళ్ల ఆకలి తీర్చడం కోసం పోరాటం చేస్తూనే ఉంటానని అన్నారు. ఐఏఎస్ అధికారి అయిన జిల్లా కలెక్టర్ సైతం మాతా శిశు ఆస్పత్రిపై స్పందించడం లేదని, ఎమ్మెల్యేల అడుగులకు మడుగులు ఒత్తడం కాదని, ఆస్పత్రుల నిర్వహణపై దృష్టి పెట్టి డాక్టర్లను నియమించాలన్నారు. ఎమ్మెల్యేతో సంబంధం లేకుండా నిధులు కేటాయించే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉంటుందని ఆ అధికారంలో డాక్టర్లను నియమించాలన్నారు. మాతా శిశు ఆస్పత్రిలో డాక్టర్లను నియమించకుంటే మహిళలతో ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. అధికారంలో ఉన్నప్పుడు ఆస్పత్రి కట్టి చూపించామని, ప్రతిపక్షంలో ఉండి మీ మెడలు వంచడం కోసం పని చేస్తున్నామని, ఇప్పటి కైనా జిల్లా కలెక్టర్,మంత్రి స్పందించి మాతా శిశును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ జెడ్పీ చైర్మన్ జక్కు హర్షిని, మంథని మాజీ జెడ్పిటిసి తగరం సుమలత, కౌన్సిలర్ మాచీడి రాజు గౌడ్, బిఆర్ఎస్ నాయకులు ఏగోలపు శంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్, శింకేసి రవీందర్, కనవేన శ్రీనివాస్ యాదవ్, గొబ్బూరి వంశీ, జంజర్ల శేఖర్, పుప్పాల తిరుపతి, దాసరి ధర్మేందర్,జావేద్, పూదరి సాగర్ గౌడ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

**నీలగిరి వార్త:**

పొగతాగడం ఆరోగ్యానికి హానికరం. ప్రతీ సినిమా మొదలయ్యే ముందు వచ్చే ఈ మాటలు విని ఎంత మంది పొగ మానేస్తారో అర్థం కాదు. పొగ తాగడం వల్ల హానికరం అని తెలిసి కూడా మానలేకపోతున్నవారు చాలామందే ఉన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని మే 31న ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు. పొగాకు వినియోగం వల్ల ఎదురయ్యే అనర్థాలను వివరించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ 1988 నుంచి ఈ పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహిస్తోంది.1987లో ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహించిన సమావేశంలో 1988, ఏప్రిల్ 7న ధూమపాన రహిత దినోత్సవం గా పిలుపునిచ్చింది. ప్రపంచవ్యాప్తంగా పొగాకు వినియోగదారులను ఏప్రిల్ 7వ తేదీన 24 గంటలపాటు పొగాకు ఉత్పత్తులను వాడకుండా ఉండమని కోరింది. దానిని అనుసరించి 1988లో జరిగిన సమావేశంలో ప్రతి సంవత్సరం మే 31న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం జరుపుకోవాలని ప్రకటించింది. పొగాకును ఏ రూపంలో తీసుకున్నా నష్టాలే అధికం. పొగాకు శరీర అవయవాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఊపిరితిత్తులకు ముప్పు వాటిల్లి ఎంఫసియా, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ ఫల్మనరీ డిసీజ్ లాంటి ప్రమాదకరమైన వ్యాధులు సోకుతాయి. మెదడులో రక్త ప్రసరణకు అంతరాయం ఏర్పడుతుంది. గొంతు కేన్సర్, గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా పీల్చేవారికీ కూడా ప్రమాదమే. పొగాకు వల్ల కలిగే నష్టాలను ప్రజలకు తెలియజేయడంకోసం అవగహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.ఈ అవగాహన కార్యక్రమాల ఫలితంగా భారతదేశంలో పొగతాగే వారి సంఖ్య 33.8 శాతం నుంచి 23 శాతానికి తగ్గింది.

